# సూర్య

17 వ వసంతంలోకి

ఎన్టీఆర్ - కృష్ణా

సోమవారం | 06 మే 2024 | పేజీలు 11


## యార్లగడ్డ సమక్షంలో వైసీపీని వీడి టిడిపిలో చేరిన ప్రముఖులు

హనుమాన్ జంక్షన్, మే 5, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ అధికార పార్టీ నుంచి పెద్ద ఎత్తున వలసలు టీడీపీకి కొనసాగుతున్నాయి. ఇప్పటికే వైసీపీ కీలక నేతలు చాలా వరకూ గట్టు దాటేశారు.



ఇప్పుడు కింది స్థాయి నేతల వంతు వచ్చేసింది. గన్నవరం నియోజకవర్గ వ్యాప్తంగా వరుసబెట్టి టీడీపీలో చేరుతున్నారు. సంక్షేమం పేరిట రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడం తప్ప అభివృద్ధి తెలియని జగన్ ప్రభుత్వం ఈసారి కుప్పకూలడం ఖాయమని భావిస్తున్న నేతలంతా ఆ పార్టీకి దూరమవుతున్నారు. ఈ క్రమంలో గన్నవరం బిళ్ళనపల్లి గ్రామ వైసీపీ సీనియర్ నాయకులు అవిర్నేని సోమేశ్వరరావు ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ నుంచి టిడిపిలోకి భారీగా చేరికలు యార్లగడ్డ సమక్షంలో పలువురు వైసిపి నేతలు తటకలూరి తాతారావు, కోపరేటివ్ తరువాయి 2లో..

### ప్రజల ఆశీస్సులతో

## అధికారంలోకి వస్తున్నాం..

### ప్రజారంజక పాలన అందిస్తాం:కొల్లు రవీంద్ర

మచిలీపట్నం మేజర్ న్యూస్ ప్రతినిది: ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వస్తున్నామని ఈ దీవెనలను ఏ శక్తి అడ్డుకోలేదని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మచిలీపట్నం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్న కొల్లు రవీంద్ర అన్నారు. కృష్ణాజిల్లాలో ఉమ్మడి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారందరూ మంచి మెజార్టీతో విజయం సాధించి, ప్రజలు మెచ్చుకునే విధంగా పాలన చేస్తారని ఆయన అన్నారు. కొల్లు రవీంద్ర ఇప్పటికే మచిలీపట్నం నియోజకవర్గ



పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో మచిలీపట్నం నగరంలోని దాదాపు అన్ని డివిజన్లో ఎన్నికల ప్రచారం కూటమి నాయకులతో, కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. ఈ ప్రచారంలో పాల్గొన్న నాయకులు అందరికి ప్రజలు స్వాగతం పలికి మా ఓట్లు మీకే అంటూ చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర కొనకళ్ల నారాయణ, బండి రామకృష్ణ, సోడిశెట్టి బాలాజీలు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రతిచోట తమ తరువాయి 2లో..

### గద్దె రామ్మోహన్

## గంజాయి డాన్

### వైసిపి అభ్యర్థి దేవినేని అవినాష్

విజయవాడ తూర్పు,మేజర్న్యూస్: 17వ డివిజన్,, రాణి గారి తోట ప్రాంతంలో తూర్పు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి దేవినేని అవినాష్ స్థానిక కార్పొరేటర్ రామిరెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిం



చారు.ప్రజలు అందరూ ఆప్యాయంగా స్వాగతం పలకటం సంతోషంగా ఉందన్నారు.వైసిపి హయం లో జరిగిన అభివృద్ధి సంక్షేమన్ని దృష్టిలో ఉంచుకుని జగన్ కి మద్దతు ఇస్తున్నాం అని ప్రజలు చెప్పటం ఆనందంగా ఉందని అన్నారు.రీటైనింగ్ వాల్ నిర్మించి స్థానిక ప్రజల కల నెరవేర్చడం జరిగిందన్నారు.అలాగే రోడ్లు,డ్రెయిన్లు,జిమ్,పార్క్ లను ఇక్కడ నిర్మించాం మని వివరించారు.టిడిపి నేతలు చెప్పుకోవటానికి ఒక్క పనికూడా చేయలేదు కదా ఈ డివిజన్ నీ గద్దె రామ్మోహన్ చిన్నచూపు చూసాడని ఆరోపించారు.175 నియోజకవర్గాల్లో మొదట గెలిచేది తూర్పు తరువాయి 2లో..



- ఓటుకు ఇంత అని ఇచ్చేవారు గెలిచాక పదింతలు సంపాదిస్తారు
- తాత్కాలిక ప్రయోజనాలు చూడకుండా గుణవంతులకు ఓటు వేయండి
- భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు

### కులం,మతం,ధనం కన్నా

## గుణం ప్రధానం

గన్నవరం,మే5,మేజర్న్యూస్:ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు పెద్ద ఆయుధమని భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. యువత తాము తప్పనిసరిగా ఓటు వేయడమే కాకుండా, తమ కుటుంబ సభ్యులు, పరిచయస్తులందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని సూచించారు. స్వర్ణ భారత్ ట్రస్ట్ విజయవాడ చాప్టర్ ఆత్కూర్లో వివిధ స్వయం ఉపాధి కోర్సుల్లో శిక్షణ పొందుతున్న యువతీ యువకులను ఉద్దేశించి ఆదివారం ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ ఓటు వేయడం ,ఇతరులు వేసేలా చూడటం యువత బాధ్యతగా భావించాలని స్పష్టం చేశారు.ఓటింగ్ శాతం తక్కువగా ఉంటోంది. 60 -70 శాతానికి పరిమితం అవుతోంది. దీంతో సంతృప్తి పడకూడదు. అనారోగ్యంతో ఉన్నవారు, ఇంట్లోంచి కదలలేని వారు ఒక రెండు, మూడు శాతం తరువాయి 2లో..

### రాష్ట్రంలో జైనులను గౌరవించిన

## ఏకైక ముఖ్యమంత్రి జగన్

### పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి షేక్ ఆసిఫ్

విజయవాడ పశ్చిమ,మేజర్న్యూస్:రాష్ట్రంలో జైనులను గుర్తించి వారికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి షేక్ ఆసిఫ్ అన్నారు. ఏపీ జైన్ అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ మనోజ్కొఠారిగారు ఆధ్వర్యంలో రాజస్థానీయుల ఆత్మీయ సమ్మేళనం ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఆదివారం నగరంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హజరైన



ఆసిఫ్గారు మాట్లాడుతూ జైనులను గుర్తించి వారికి ప్రత్యేకంగా దేశంలోనే మొదటిగా ఏపీ జైన్ కార్పొరేషన్ను ఏర్పాటు చేసిన గొప్ప ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అన్నారు. దేశంలో కులమతాలకు అతీతంగా పేదరికమే ప్రాతిపదికను అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి పేదరిక నిర్మూలనకు పాటుపడిన వ్యక్తి జగన్మోహన్రెడ్డి అన్నారు. అటువంటి ముఖ్యమంత్రిని మరోసారి ఎన్నుకోవాల్సిన అవసరాన్ని, అవశ్యకతను అందరూ గుర్తించాలన్నారు. జైనులు ఇతర రాజస్థానీయులు విజయవాడ నగరంలో అనేక దశాబ్ధాలుగా స్థిర నివాసం ఏర్పరచుకొని అన్నదమ్ముల్లా జీవిస్తున్నారన్నారు. శాంతియుత జీవితాలను తరువాయి 2లో..

## వైసీపీలో బీసీలకు అన్యాయమే జరిగింది!

### బొండా ఉమామహేశ్వరరావు

విజయవాడ సెంట్రల్,మేజర్న్యూస్: సింగ్ నగర్, సింగ్ నగర్ లోని గుజ్జల సరళ దేవి కళ్యాణ మండపం నందు ఈరోజు సెంట్రల్ నియోజకవర్గ వడ్డెర సంఘ ఆత్మీయ సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జనసేన భారతీయ జనతా పార్టీలు బలపరిచిన విజయవాడ సెంట్రల్



నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం సభ్యులను ఉద్దేశించి బోండా ఉమా మాట్లాడుతూ లివడ్డెరలంతా తెలుగుదేశం పార్టీ వైపే అని ఈ సమావేశం చూస్తే అర్థమవుతుంది అని చెప్పారు.టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు అనేక సంక్షేమ ఫలాలు అందించామని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ఈ 57 మాసాల సాగించినటువంటి పాలనలో బీసీలకు ఉన్నటువంటి హక్కులను, అభివృద్ధిని, సంక్షేమాన్ని పూర్తిగా కాల రాసినటువంటి వాస్తవాలను ఈ సమావేశంలో మాట్లాడటం జరిగింది.బీసీలకు అండదండ తరువాయి 2లో..

### ఎన్డీయే కూటమి

## అధికారంలోకి రావటం ఖాయం

- చంద్రబాబుతోనే మెరుగైన పాలన సాధ్యం
- టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)
- గొల్లపూడి లో ఎన్నికల ప్రచార ర్యాలీ
- వసంత కృష్ణ ప్రసాద్ తో కలిసి పాల్గొన్న కేశినేని శివనాథ్
- కేశినేని శివనాథ్ కి మద్దతుగా ర్యాలీలో పాల్గొన్న యాక్టర్ రఘు
- జాతరను తలపించిన ర్యాలీ...కదం తొక్కిన నాయకులు
- ర్యాలీగా బారులు తీరిన జనప్రభంజనం
- సైకో పోవాలి సైకిల్ రావాలి నినాదాలతో మార్మోగిన గొల్లపూడి



4లో..

## (మొదటిపేజీ తరువాయి)
## గుణం ప్రధానం

మినహాయిస్తే మిగిలిన వారంతా ఓటు వేయాలి. అని సూచించారు.
ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా, నిర్భీతిగా ఓటు వేయాలని వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. అదిస్తాం, ఇదిస్తాం, ఓటుకు అంతిస్తాం, ఇంతిస్తాం అనేవారు ఆరోజు ఇస్తారు. ఆ తర్వాత ఐదేళ్లు పదింతలు వసూలు చేసుకుంటారు. డబ్బు ప్రభావానికి, కులం ప్రభావానికి, మతం ప్రభావానికి లోను కాకుండా గుణము చూసి ఓటు వేయాలి. సమర్థత చూసి ఓటు వేయాలి. బూతులు మాట్లాడని వారు, తప్పుడు పనులు చేయని వారిని గెలిపించాలి. మంచి వారిని గెలిపిస్తే మంచి ప్రభుత్వం వస్తుంది. మంచి ప్రభుత్వంతోనే మంచి చట్టాలు వస్తాయి, మంచి పథకాలు వస్తాయి. అందరికీ మంచి జరుగుతుంది. ఎవరు మంచి వారో మీకు తెలుసు. మీరు రోజూ చూస్తూనే ఉన్నారు. మంచి వారెవరో నిర్ణయించుకుని ఓటు వేయండి. బూతులు మాట్లాడే వారికి పోలింగ్ బూత్ లలో ఓటు వేయడం ద్వారా తగిన సమాధానం చెప్పండి. " అని సూచించారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ "మరొకరిపై ఆధారపడకుండా తమ కాళ్ళపై తాము నిలబడడానికి స్వర్ణభారత్ ట్రస్ట్ లో అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల శిక్షణ ఎంతో ఉపకరిస్తుంది. ఈ కోర్సుల్లో శిక్షణ పొందుతూ యువతరం నైపుణ్యం సాధించటం నాకు ఎంతో సంతోషంగా ఉంది. స్వయం సమృద్ధి సాధించే లక్ష్యంతో వివిధ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న మీ అందర్నీ చూస్తుంటే నాకు చాలా ఆనందంగా ఉంది. మీలాంటి పట్టుదల ఉన్న యువతరంతో రాష్ట్రాలు,దేశం అభివృద్ధి పథంలోకి వెళ్తాయి." అని చెప్పారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పూర్వ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ , ఆంధ్రప్రదేశ్ శాసనసభ సెక్రటరీ జనరల్ రామాచార్యులు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## అధికారంలోకి వస్తున్నాం..

ఉపన్యాసాలతో ప్రజలను ఆకట్టుకున్నారు. నేను సైతం ప్రపంచాగ్నికి సమిధినొక్కటి ఆహుతిచ్చాను... నేను సైతం భువన ఘోషకు అశృవొక్కటి ధారపోశాను అంటూ ప్రచారం చేస్తుంటే మేము సైతం... మేము సైతం అంటూ ప్రజలు వెంట నడిచారు. గెలుపుకు సంకేతం ఇది. ఇంతకంటే ఇంకేం కావాలి నాకు తండ్రి రాజకీయ నటుడు అయితే తనయుడు గంజాయి నటుడు అంటూ కొల్లు రవీంద్ర ప్రచారంలో విమర్శలు గుప్పించారు. మళ్లీ అధికారంలోకి వస్తామన్న అహంభావంతో ఎన్నికల కోడ్ ఉన్నా లెక్కచేయ కుండా పోలీసులను అడ్డుపెట్టుకుని దౌర్జన్యాలకు దిగుతున్నారన్నారు. మద్యనిషేధం అని చెప్పి ప్రజలను మద్యానికి బానిసలు చేసి, వారి శక్తి సామర్థ్యాలు నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ప్రశాంతంగా ఉండే మచిలీపట్నంలో గంజాయి బ్యాచ్ ని అడ్డుపెట్టుకుని ప్రజలను భయభ్రాంతుల గురి చేస్తున్నార న్నారు.తండ్రి, కొడుకుల మాయమాటలను ప్రజలు అర్థం చేసుకున్నారు కనుక పేర్ని కిట్టును ఓడించడానికి కంకణం కట్టుకున్నారని అన్నారు. పేర్ని అక్రమ సంపాదనను తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వెలికి తీస్తామని కొల్లు రవీంద్ర అన్నారు. నిజాయితీని గురించి మాట్లాడే పేర్ని నిజాయితీగా తను సంపాదించిన అవినీతి అక్రమ సంపాదన బయట పెట్టాలని డిమాండ్ చేశారు. పేర్ని కుటుంబం రాజకీయ సన్యాసం తీసుకునే సమయం ఆసన్నమైందన్నారు.

నా ఎదుగుదలను చూసి సహించలేని పేర్ని నాని తనపై అక్రమ హత్య కేసు పెట్టించి 54 రోజులు జైల్లో పెట్టించారని, చేయని నేరానికి తన కుటుంబాన్ని ఇబ్బందులు పెట్టారని అన్నారు. భయంతో రాజకీయాలను వీడి ప్రజాసేవకు దూరంగా ఉంటానని పేర్ని కలలు కన్నారని అది ఎంత మాత్రం జరగదనీ, ప్రజాసేవలోనే ఉంటానని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

## ఏకైక ముఖ్యమంత్రి జగన్

అందరం గడుపతున్నామన్నారు. అటువంటి చక్కని శాంతియుత జీవనం కావాలంటే మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలన్నారు.

తాను కార్పొరేటర్‌గా, ఏపీ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పని చేశానని, జగన్‌మోహన్‌రెడ్డి తన విధేయతను చూసి ఎమ్మెల్యే సీటును ఇచ్చి గౌరవించాడని చెప్పారు. స్థానికుడునైన తాను ఎమ్మెల్యేగా అందరికీ అందుబాటులో ఉంటానని చెప్పారు. ఆంధ్రా మాల్యా సుజనాచౌదరి ప్రజలను దోచుకోవటానికి మాత్రమే ఇక్కడ పోటీ చేస్తున్నారని అటువంటి వ్యక్తులను తరిమికొట్టాలని చెప్పారు. ఎంపీ కేశినేని నాని కుమార్తె కేశినేని శ్వేతగారు మాట్లాడుతూ తన తండ్రి నాని పదేళ్లగా ఎంపీగా ఉంటూ విజయవాడ పార్లమెంట్ పరిధిలో సుమారు ఎనిమిది వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. అలాగే జైనులు ఇతర రాజస్థానీయులకు తాము అండగా



ఉంటామన్నారు. రానున్న ఎన్నికల్లో కేశినేని నాని, ఆసిఫ్‌లను గొప్ప మెజార్టీతో గెలిపించాలని కోరారు. సభకు అధ్యక్షత వహించిన ఏపీ జైన్ కార్పొరేషన్ ఛైర్మన్ మనోజ్‌కొఠారిగారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని జైన్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి తమను గౌరవించిన జగన్‌కు తామందరం అండగా ఉంటామన్నారు.

ఇప్పుడు ఇతర రాష్ట్రాల్లో జైన్ కార్పొరేషన్ల కోసం అక్కడ ఉన్న జైనులు అక్కడి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొస్తున్నారని చెప్పారు. మహావీర్ భగవానుడికి, జైనులకు అనేక రూపాల్లో మేలు చేసి తమను గత ప్రభుత్వాలకు భిన్నంగా ఆదరించి అక్కున చేర్చుకున్నారని వివరించారు.
ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీగారు, ఏపీ ఇండస్ట్రియల్ డవలప్‌మెంట కార్పొరేషన్ ఛైర్మన్ బండి పుణ్యశీలగారు, జిల్లా వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ షేక్ గౌస్‌మొహిద్దీన్‌గారు, కార్పొరేటర్లు మండేపూడి ఛటర్జీగారు, మహాదేవు అప్పాజీరావుగారు, నాయకులు హాయత్‌గారు, కర్రి గౌరిగారు తదితరులు పాల్గొన్నారు.

## గద్దె రామ్మోహన్ గంజాయి డాన్

నియోజకవర్గమేనని జోష్యంచెప్పారు.ల్యాండ్ టైటిల్ లింగ్ యాక్ట్ గురించి టీడీపి చేస్తున్న దుష్ప్రచారానికి అధికారులు గుణపాఠం చెప్పారన్నారు.జగన్ పై చేస్తున్న తప్పుడు ప్రచారానికి అధికారులు చెక్ పెట్టారని తెలిపారు.గద్దె రామ్మోహన్ గంజాయి కి పునాది వేశారని ఆరోపించారు.తన వాకిట్లోనే గద్దె గంజాయి పెంచారని,గంజాయి డాన్ గద్దె రామ్మోహన్ అని,గద్దె బ్యాచ్ గంజాయి మత్తులో అనేక అనేక ఆగడాలు చేశారని తెలిపారు.పేకాట,గంజాయి,బెట్టింగ్,కాల్ మని ప్రోత్సహించింది గద్దె అన్నారు.అభివృద్ధి,సంక్షేమానికి వైసిపి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని,పది సంవత్సరాలపాటు అబద్ధాలు చెప్పిన గద్దెని ప్రజలు ఛీ కొడుతున్నారన్నారు.

## వైసీపీలో బీసీలకు అన్యాయమే జరిగింది!

ఇచ్చేది తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ జెండా బీసీలకు అండాన్ని ఆనాడు మహానుభావులు స్వర్గీయ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు గారు మొదలుకొని నారా చంద్రబాబునాయుడు గారు నారా లోకేష్ వరకు కూడా బీసీలను అక్కున చేర్చుకుని వారి హక్కుల కోసం పోరాటం కాకుండా వారికి ఉండాల్సినటువంటి సంక్షేమ పథకాలు అన్ని తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున అందజేసినటువంటి వివరాలను కూడా ఈ సమావేశంలో వెల్లడించడం జరిగింది.జగన్మోహన్ రెడ్డి బీసీలను మోసం చేస్తూ స్థానిక ఎన్నికల్లో 25 ఏళ్లగా 34% ఉన్నటువంటి బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి 10 శాతం కోటా తో 16,800 రాజ్యాంగ బద్ధ బీసీ పదవులను రద్దు చేయడం నిజం కాదా అని?..
75 మందికి పైగా బీసీ నాయకులు ఈ ప్రభుత్వ అక్రమాలు ఎదిరించినందుకు హత్య చేయబడగా 2540 మంది ఈ నిరంకుశ జగన్ రెడ్డి పాలనలో దాడులకు గురవటం నిజం కాదా?..బీసీలను మానసికంగా దెబ్బతీయటానికి వారిపై 26 వేల కేసులు పెట్టడం నిజం కాదా?, 70 వేలకు పైగా బీసీ బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయలేదు ఇది నిజం కాదా?, 13 బీసీ భవనాలు, 1180 కమ్యూనిటీ హాళ్లు నిర్మాణాలను నిలిపివేయటం నిజం కాదా?, బీసీ సబ్ ప్లాన్ కోసం టిడిపి హయాంలో 36,4075 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసింది కానీ ప్రస్తుత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హయాంలో 76,000 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి బీసీలకు అన్యాయం చేయడం నిజం?,..
టిడిపి హయాంలో టీటీడీ బోర్డు ఛైర్మన్ లాంటి గౌరవపదమైనటువంటి పదవులు బీసీలకు ఇస్తే ఇప్పుడు 90% నామినేటెడ్ పదవులు అన్ని ముఖ్యమంత్రి సామాజిక వర్గానికి చెందినటువంటి రెడ్డి కులస్తులకు ఇవ్వడం నిజం కాదా అని జగన్ రెడ్డి ప్రభుత్వం పై పెద్ద ఎత్తున విమర్శలు చేశారు.టిడిపి ప్రభుత్వ హయాంలో 36 లక్షల 90 వేల 412 మందికి బీసీ విద్యార్థులకు పోస్టు మెట్రిక్ స్కాలర్షిప్లు ఇచ్చినది నిజం కాదా?.%చీ=% విదేశీ విద్యాధరణ పేరుతో విదేశాల్లో బీసీలు చదువుకునేందుకు పేద విద్యార్థులు కలలను నెరవేరుస్తూ ప్రతి విద్యార్థికి పది లక్షలు రూపాయల చొప్పున 150.50 కోట్లు సహాయం చేయటం నిజం కాదా?...200 కోట్ల రూపాయల తో 1,47 వేల కులవృత్తులు చేసుకునే వారికి 90 శాతం సబ్సిడీతో పనిముట్లను అందించి ఆదరణ టు ద్వారా నాలుగు లక్షల 20వేల మందికి 930 కోట్లు మంజూరు చేసినది తెలుగుదేశం ప్రభుత్వం కాదా?.3700 కోట్ల ఖర్చుతో వ్యక్తిగత రుణాలు 2లక్ష ల చొప్పున ప్రతి వ్యక్తికి రుణాలు ,10లక్షల చొప్పున గ్రూప్ రుణాలు, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో బీసీ కార్పొరేషన్ ద్వారా ఇచ్చినది నిజం కాదా?...బీసీ బీసీలకు వధువుకి పెళ్లి కానుక 112 మంది పెళ్ళికానుక , తల్లి బిడ్డల ఎక్స్ప్రెస్ వాహనాలను పెట్టామని, ఏపీ స్టడీ సర్కిల్ ను ఏర్పాటు చేశాం చంద్రన్న బీమా ను ఏర్పాటు చేశాం ఇవన్నీ బీసీలను అక్కున చేర్చుకునేటువంటి విధంగా పెద్ద ఎత్తున నారా చంద్రబాబు నాయుడు హయాంలో జరిగిందిన్నారు.వడ్డెర కులస్తులందరికీ పెద్ద ఎత్తున ఆర్థికంగా సహకారం అందించడమే కాకుండా వారి భవిష్యత్తును తీర్చిదిద్దే అటువంటి విధంగా తెలుగుదేశం ప్రభుత్వం ముందుకు సాగింది నిజం కాదా, ఈ సమావేశంలో బీసీలకు చేసినటువంటి అభివృద్ధిని వివరించారు.జగన్మోహన్ రెడ్డి 2019 నుండి ఈరోజు వరకు ఈ 56 మాసాల కాలంలో దగా చేసినటువంటి అన్ని అంశాలను ప్రజలకు వివరించాలని సూచించారు .
ఈ సమావేశంలో: ఓర్సు మాస్తాన్, వడ్డెర సంఘం అధ్యక్షులు గుంజ లక్ష్మణరావు, తమ్మిశెట్టి ప్రసాద్, గుంజ గురుమూర్తి, గోగుల లక్ష్మణరావు, కుంచాల సావిత్రి, పవన్, ఉప్పు దుర్గారావు, శ్రీరామ్, పున్నారావు, దేవుళ్ళ శ్రీను , వేముల భవాని తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి టిడిపిలో చేరిన ప్రముఖులు

బ్యాంక్ ప్రెసిడెంట్ వెలవెల రామకృష్ణ గ్రామ సర్పంచ్ కలపాల వెంకటేశ్వరరావు గ్రామపంచాయతీ సెక్రెటరీ అనగానే మల్లికార్జునరావు అనగాని సత్యనారాయణ, పెనుమాల ధర్మారావు, పెనుమల శ్రీనివాసరావు, ఆరేపల్లి బసవ పున్నయ్య, కోసగాని వెంకటేశ్వరావు, వెలవల రాము, వేముల రాము వేముల రంగారావు తాత దుర్గా రమేష్, వెలవెల కృష్ణకుమార్, దేవరపల్లి జోజి అప్పగాసిరి నాగరాజు, మాజీ ఎంపిటిసి పులుగు సంసోన్ బుల్ల జోజి, పులుగు రాజా, గొల్లపల్లి ఏసేబు పులుగు సుధీర్, చొడగిరి రంగారావు మట్ట నాగమల్లేశ్వరరావు, కలపాల రాము మెరుగు గాంధీ, పల్లె రాంబాబు, పులుగు రాకేష్, వేర్ల ఏసు, కలపాల స్వామి, కలపాల నాగరాజు, పల్లి రవి, భోగినేని పిచ్చేశ్వరావు మరియు తదితరులు కిలక నేతలు వైసిపి నుండి టిడిపి పార్టీలో చేరారు. బాపులపాడు ఓ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఆవిర్నేని సోమేశ్వరరావు ఆద్వర్యంలో గన్నవరం నియోజకవర్గ వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు భారీ మోజార్టీతో గెలవటం ఖాయమని అన్నారు. కక్షపూరిత రాజకీయాలకు గన్నవరం నియోజకవర్గ ప్రజలకు తప్పకుండా గుణపాఠం చెబుతారనన్నారు. నిజమైన వైసీపీ శ్రేణులంతా ఐదేళు గా వల్లభనేని వంశీ తీరుతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. తన శక్తివంచన లేకుండా యార్లగడ్డ వెంకట్రావు గెలుపుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కొత్తపల్లి గ్రామం నుండి కూడా టిడిపి లోకి చేరికలు జరిగాయి. బొకినాల వెంకటరత్నం, బొకినాల క్రాంతి కుమారి, బొకినాల ప్రభాకరరావు, బొకినాల ప్రియాంక, బొకినాల రాంబాబు, బొకినాల రాజు, బొకినాల రాణి తదితరులు టిడిపిలోకి చేరగా యార్లగడ్డ వెంకట్రావు వారికి కండువా వేసి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, చలమలశెట్టి రమేష్ బాబు, దయాల రాజేశ్వరరావు మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## గద్దె రామ్మోహన్ ఒద్దు బాబోయ్ అంటున్నా తూర్పు నియోజక వర్గం ప్రజలు

**దేవినేని సుధీర.......**

విజయవాడ కృష్ణలంక , మేజర్ న్యూస్:విజయవాడ తూర్పు నియోజకవర్గం లో కాలమని, బెట్టింగులు, సెక్స్ రాకెట్లు, గంజాయి,వంటి వ్యాపారం చేసే ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తూర్పు నియోజకవర్గం ప్రజలు ఒద్దు అంటూ నిర్ణయం తీసుకున్నార నీ దేవినేని సుధీర అన్నారు. ఆదివారం తూర్పు నియోజకవర్గం పరిధిలోని కృష్ణలంక 21 వ డివిజన్ లో ఎన్నికల ప్రచారం చేస్తూ తమ అమూల్య మైనా ఓటు ఫ్యాన్ గుర్తు పై వేసి అవినాష్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ పుప్పాల కుమారి, రాజ మరియి వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓడిపోతామన్న భయంతో కుయుక్తులు పన్నిని వైసీపీ

విజయవాడ సెంట్రల్,మేజర్న్యూస్: సింగ్ నగర్ లోని తెలుగుదేశం పార్టీ సెంట్రల్ నియోజకవర్గం కార్యాలయంలో ఈరోజు జనసేన సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త బొలిశెట్టి వంశీకృష్ణ, జనసేన నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా విలేకరులను ఉద్దేశించి బొలిశెట్టి వంశీకృష్ణ మాట్లాడుతూబీ–సెంట్రల్ నియోజకవర్గం లో జనసేన తెలుగుదేశం పార్టీ భారతీయ జనతా పార్టీ ల కూటమి అభ్యర్థులుగా కేశినేని శివనాద్ చిన్ని , పార్లమెంట్ అభ్యర్థిగా బోండా ఉమామహేశ్వర రావు అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేయుచున్నారు. వీరికి జనసేన పార్టీ సంపూర్ణ మద్దతు సహకారం అందిస్తున్నాయి కానీ వైసీపీ నాయకులు కుయుక్తులతో గొల్లపల్లి ఫణిరాజును ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిల బెట్టింది. జనసేన పార్టీ సెంట్రల్ నియోజక్ వర్గంలో పోటీ చేయడం లేదు అన్న విషయం ప్రజలకు తెలుసు కానీ ఓడిపోతాం అనే భయంతో వైఎస్ఆర్సీపీ నాయకులు గాజు గ్లాస్ గుర్తును ప్రచారం చేస్తూ కూటమి అభ్యర్థుల మెజారిటీని తగ్గించటానికి కుయుక్తులు పన్నుతున్నారు. ఇందులో భాగముగా ఇండిపెండెంట్ అభ్యర్థి ప్రచార రథంపై ప్రచార వాహనాలపై ప్రచార వాహనాలపై పాంప్లెట్ లపై స్టిక్కర్స్ పై మా పార్టీ అనుమతి లేకుండా మా నాయకుల అనుమతి లేకుండా మా అనుమతి లేకుండా జనసేన పార్టీ అధ్యక్షులు అయినటువంటి కొణిదల పవన్ కళ్యాణ్ ఫోటో



చాటుగా వాడుకుంటున్నారు.ఇది ఎన్నికల నిబంధనలకు విరుద్ధం నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చిన వైఎస్ఆర్సిపి నాయకులు ఇలాంటి పనులకు పాల్పడుతున్నారు వారి ఆటలు సాగవు ఈ విషయము ఐ సెంట్రల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అయినటువంటి స్వప్నిల్ దినకర్ గారిని అత్యవసరముగా కలిసి పిబి సిద్ధార్థ కాలేజీ వద్ద పోస్టల్ బ్యాలెట్ విధులలో ఉన్నటు వంటి వారికి తగు రుజువులతో ఆధారాలతో ఫిర్యాదు చేయడం జరిగినది. వెంటనే మా అధ్యక్షులు ఫోటోలు మా అనుమతి లేకుండా మా పార్టీ అనుమతి లేకుండా వాడుకుంటున్న ఫణి రాజును అరెస్టు చేయాలి, వారి వాహనాలను సీజ్ చేయాలి ఎన్నికలలో మనం పనులు చేస్తామో వివరించి ప్రజలను ఓట్లు అడగాలి అంతేకానీ దొంగ చాటుగా ఫేస్ వాల్యూ ఉన్నటువంటి మా పవన్ కళ్యాణ్ ని ఇలా వాడుకోవడం దీనిపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేస్తాం. హరి ఇలాంటి వాటిని వెంటనే రిటర్నింగ్ అధికారి గారు నిలువరించాలి లేకపోతే ప్రజాస్వామ్య విలువలు మంట కలిసి పోతాయి. మా జన సైనికులు సంయమనం తో ఉన్నారు, చర్యలు తీసుకోకపోతే దయచేసి ఈ విషయాన్ని ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకొని సెంట్రల్ నియోజకవర్గ జనసేన పార్టీగా విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ మెమొరాండం ఇచ్చిన వారిలో బీ–తెలుగుదేశం పార్టీ నాయకులు ఘంటా కృష్ణమోహన్,జనసేన నాయకులు కామెళ్ళ సోమనాదం, దాకమ్మ్రి నాగేష్, దాసరి నాగరాజు, యాంపాటి ప్రభు, కుప్పాల శ్రీనివాస్, అబ్దుల్ నజీబ్, తాడి దుర్గారావు,పాల్గొన్నారు.

# అమరావతి వాసులను నయవంచనకు గురిచేసిన ఘనత జగన్ రెడ్డి దే

గన్నవరం,మే 5, మేజర్న్యూస్:సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమికి 160 స్థానాలు తధ్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. గన్నవరం నియోజకవర్గం జక్కుల నెక్కలం గ్రామంలో గన్నవరం నియోజకవర్గ



తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావుతో కలసి ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మరో మాట లేకుండా గత ఐదు సంవత్సరాలలో విధ్వంసకర పాలన కొనసాగించారన్నారు. మద్య నిషేధం అమలు చేస్తానని మహిళలను సిపిఎస్ రద్దు చేస్తానని ఉద్యోగస్తులను రాజధానిని బ్రహ్మాండంగా కడతానని అమరావతి వాసులను నయవంచనకు గురిచేసిన ఘనత జగన్ రెడ్డి దే అని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళ శక్తి పథకంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు పరిచేందుకు మేనిఫెస్టోలో హామీ ఇవ్వడం జరిగిందన్నారు. సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందివ్వడంతో పాటు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందిస్తామన్నారు అదే విధంగా వెనుకబడిన కులాలలో చేతివృత్తులను ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. లిక్కర్ షాపుల్లో 10% గౌడ కులస్తులకు అందించడంతోపాటు యాదవ సామాజిక వర్గానికి గొర్రెల యూనిట్లను మంజూరు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో తుల్లిమెల్లి ఝున్సీ , మాజీ ఎంపీపీ, సర్నాల బాలాజీ, ప్రసాదంపాడు సర్పంచ్ బెనర్జీ, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కాట్రూ అప్పారావు, కాట్రూ అప్పారావు కాట్రూ శ్రీనివాస్, మాజీ బ్యాంక్ డైరెక్టర్ పిల్లగల్ల శ్రీను వేర్ల రాంబాబు, జనసేన నాయకులు, ముద్దరబోయిన అభిమానులు, సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

### ముస్లింలను ద్వేషించే ఎన్డీఏ కూటమికి, మైనార్టీవర్గాల సంక్షేమానికి

# పెద్ద పీట వేసే వైసీపీ ప్రభుత్వానికి సమరం

### మచిలీపట్నం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)

మచిలీపట్నం, మేజర్న్యూస్ : ఈనెల 13వ తేదీన పేదలకు, పెత్తందార్లకు మధ్య యుద్ధం జరుగుతుందని అదే సమయంలో ముస్లింలను ద్వేషించే ఎన్డీఏ కూటమికి, మైనార్టీవర్గాల సంక్షేమానికి పెద్ద పీట వేసే వైసీపీ ప్రభుత్వానికి మధ్య భీకర సమరం సైతం జరుగుతున్న విషయం ప్రతి ఒక్కరు తప్పక గుర్తు ఉంచుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) సూచించారు. ఆదివారం పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలో 38, 39, 40వ డివిజన్లలో ఎన్నికల ప్రచారంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పలు డివిజన్లలో మహిళలు ఆయనకు స్వాగతం పలికారు. వైఎస్సార్ సిపి అధికారం లోకి వచ్చిన నాటి నుంచి



జగనన్న అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పేర్ని క్రిష్ణమూర్తి (కిట్టు) ప్రజలను ఉద్దేశించి



మాట్లాడుతూ 2019లో వైసీపీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినవాటిలో 99 శాతం అమలు చేసింది సీఎం జగన్మోహనరెడ్డి మాత్రమే అని చెబుతూ, అందులో మైనార్టీల కోసం ఇచ్చిన హామీలు నూరుశాతం అమలయ్యాయిన్నారు. వక్ఫ్ బోర్డ్, ముస్లిం మైనార్టీల ఆస్తుల రీసర్వే, పరిరక్షణకు జగనన్న ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారని ప్రశంసించారు. అలాగే, హజ్ యాత్రకు సాయం చేశారని, వైఎస్ఆర్ బీమా సౌకర్యం కల్పించారన్నారు. ఇమామ్ లకు జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇచ్చారని, ఇమామ్ ల గౌరవ వేతనాన్ని రూ.10వేలకు, మౌజమ్ ల వేతనాన్ని రూ.5 వేలకు పెంచారన్నారన్నారు. జగనన్న మేనిఫెస్టోలో చెప్పని వాటిని సైతం అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి ఆయన ఒక్కరేనని పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. ముస్లింలకు డిప్యూటీ సీఎం పదవి, మండలిలో డిప్యూటీ చైర్ పర్సన్ పదవి ఇచ్చి గౌరవించారన్నారు. ఉర్దూకి రెండో అధికార భాషగా గుర్తింపు తెచ్చారన్నారు. గతంలో హజ్ యాత్రికులు హైదరాబాద్ నుంచి యాత్రకు వెళ్లాల్సి వచ్చేదని, జగనన్న హయాంలో విజయవాడ నుంచే వారు యాత్ర మొదలు పెట్టేలా ఎంబార్కేషన్ పాయింట్ ఏర్పాటు చేశారన్నారు. ఏపీ మైనార్టీస్ కాంపోనెంట్ చట్టం చేసి మరీ ఆయా హామీల అమలుకి చట్టబద్ధత కలిగేలా చేయడమే కాక 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా 7 సీట్లు ముస్లిం వర్గానికి కేటాయించి వారిపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నది జగనన్న మాత్రమే అని పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జ్ లు వైసీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## పోరంకిలో జోగి రమేష్ ఎన్నికల ప్రచారం

తాడిగడప, మేజర్ న్యూస్: పట్టణంలోని పోరంకి నందు ఎన్నికల ప్రచార పర్యటనలో భాగంగా ప్రతి ఒక్కరిని కలుసుకొని ప్రభుత్వం అందిస్తున్న



సంక్షేమ పథకాలు వివరిస్తూ, పట్టణంలో ఉన్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మాత్యులు,పెనమలూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త జోగి రమేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజా ప్రతి నిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల 10 కుటుంబాలు టిడిపిలో చేరిక

కంచికచర్ల మే 5 మేజర్ న్యూస్ స్థానిక వసంత కాలనీ కిచెందిన భవన నిర్మాణ కార్మిక 10 కుటుంబాల వారు వసంత కాలనీ లోని పార్టీ కార్యాలయంలో ఆదివారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టిడిపి నాయకులు



నన్నపనేని సాంబశివరావు, నన్నపనేని సీతారామరాజు ( బుల్లి బాబు), నన్నపనేని బాబు, వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నన్నపనేని బ్రదర్స్ మాట్లాడుతూ కొత్తగా పార్టీ చేరిన వారు పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడి అక్కారావు, జంపాని ప్రసాద్ ,తోట లక్ష్మీ నరసయ్య,రంగిశెట్టి నరసింహారావు, షేక్ ఖాసిం సాహెబ్, ఇమ్రాన్, తాళ్లూరి జాలయ్య ,షేక్ నాగుల్ మీరా, నాగవరపు స్వామి, పోచంపల్లి అల్లాబక్షు, బండి రామారావు, గోనుగుంట్ల ఆదినారాయణ, టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## వైసిపి పార్టీపై అబాండాలు వేయటం తగదు: భవాని ప్రసాద్

జగ్గయ్యపేట,మే 5, పట్టణంలో ఎటువంటి అనుమతులు లేకుండా నడిపిస్తున్న వెంకట సన్నీ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని అధికారులు మూసివేస్తే దాన్ని వైసీపీపై నెట్టడం ఎంతవరకు సమంజసమని యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్ అన్నారు.ఆదివారం జగ్గయ్యపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు భవాని ప్రసాద్ మాట్లాడుతూ వెంకట సన్నీ హాస్పిటల్ పై అనేక సందేహాలు వ్యక్తం చేశారు. అనుమతులు



లేకుండా హాస్పటల్ ను నడిపించడం చట్టరీత్యా నేరమనే విషయం ఆసుపత్రి యజమాని వీర కృష్ణ కు తెలియదా అని ప్రశ్నించారు. తానేదో పార్టీ మారాడని అందుకే తన ఆసుపత్రిని మూసి వేయించారని వైఎస్ఆర్సిపి పై అబండాలు వేయడం తగదని అన్నారు.జగ్గయ్యపేట నియోజకవర్గంలో వైయస్సార్సీపి నాయకులు ఎలాంటి వ్యాపారాలను దెబ్బతీయలేదని వ్యాపారస్తు లందరూ సంతోషంగా తమ వ్యాపారాలను చేసుకుంటున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు అమ్మవారి దేవస్థానం చైర్మన్ జంగాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద సంఖ్యలో జనసేన పార్టీలో చేరిక

మచిలీపట్నం, మేజర్న్యూస్ : మచిలీపట్నం నియోజకవర్గం, భోగిరెడ్డిపల్లి, నెలకురు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో, జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి పార్లమెంటు అభ్యర్థి వల్లభనేని బలాసౌరి ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో భోగి రెడ్డి పల్లి సర్పంచ్ గరికిపాటి శ్రీరాములు, గరికపాటి వీరభద్రుడు, కృష్ణ ఆంజనేయులు, వీరాంజనేయులు, చీలంకుర్తి రాజారావు ఈఎక్స్ సర్పంచ్, రవీంద్రబాబు, ఈఎక్స్ ఎంపీపీ వాకా జయరాం, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్డీయే కూటమి అధికారంలోకి రావటం ఖాయం

●చంద్రబాబుతోనే మెరుగైన పాలన సాధ్యం
●టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)
●గొల్లపూడి లో ఎన్నికల ప్రచార ర్యాలీ
●వసంత కృష్ణ ప్రసాద్ తో కలిసి పాల్గొన్న కేశినేని శివనాథ్
●కేశినేని శివనాథ్ కి మద్దతుగా ర్యాలీలో పాల్గొన్న యాక్టర్ రఘు
●జాతరను తలపించిన ర్యాలీ...కదం తొక్కిన నాయకులు
●ర్యాలీగా బారులు తీరిన జనప్రభంజనం
●సైకో పోవాలి సైకిల్ రావాలి నినాదాలతో మార్మోగిన గొల్లపూడి

విజయవాడ : రాష్ట్రంలో సైకిల్ జోరు ప్రభంజ నంగా మారింది. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అధికారంలోకి రాబోతుందని నారాచంద్రబాబు నాయకత్వంలో ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ర్యాలీగా జరిగిన ఈ ప్రచారంలో ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. కేశినేని శివనాథ్ విజయాన్ని కాంక్షిస్తూ సినీ యాక్టర్ రఘు ఈ ర్యాలీ లో



పాల్గొని సైకిల్ గుర్తుకి ఓటు వేయాలని కోరారు. గొల్లపూడి వన్ సెంటర్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ అయ్యప్ప స్వామి గుడి రోడ్, గంగానమ్మ గుడి బజారు, దేవినేని బజారు, మన్నేవారి బజారు, మసీద్ ల మీదుగా మైలురాయి సెంటర్ వరకు సాగింది. ఆ సెంటర్ లోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి కేశినేని శివనాథ్, వసంత కృష్ణ ప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. వందలాది ఎన్డీయే నాయకులు, కార్యకర్తలు పాల్గొన్న ఈ ర్యాలీకి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పసుపుమయంగా మారిన గొల్లపూడిలో మహిళలు నాయకులకి ఘనస్వాగతం పలికారు. మంగళ హారతులిచ్చి విజయీభవ అంటూ ఆశీర్వదించారు. చైతన్య రథం పై వున్న కేశినేని శివనాథ్, వసంత కృష్ణ ప్రసాద్ ఓటర్లకు అభివాదం చేస్తూ రెండు ఓట్లు సైకిల్ గుర్తుకే వేయాలని కోరారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఓటర్లందరూ ఓటు హక్కు తప్పక వినియోగించు కోవాలని కోరారు. మైలవరం నియోజకవర్గ అభివృద్ధి విషయంలో కృష్ణ ప్రసాద్ తో పాటు తను కూడా వుంటానని చెప్పారు. ఇక వసంతకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మన కలల అమరావతి రాజధానిగా మిగలాలంటే చంద్రబాబు ను ముఖ్య మంత్రిగా గెలిపించు కోవాలన్నారు. ప్రతి ఒక్కరూ రెండు ఓట్లు సైకిల్ గుర్తు పై వేసి తనని ఎమ్మెల్యేగా, ఎంపి గా కేశినేని శివనాథ్ కు భారీ మెజార్టీ అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ చార్జ్ అక్కల రామ్మోహన్ (గాంధీ), రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు గూడపాటి పద్మశేఖర్, గ్రామపార్టీ ప్రెసిడెంట్ నర్రా వాసు, నూతలపాటి నారద, మాజీ ఎంపిపి వల్లమూడి జగన్ మోహన్ రావు, కరీముల్లా, మసిబొగ్గు చెంచయ్య, జనసేన పార్టీ మండలాధ్యక్షుడు ధర్మారావు, బిజెపి గొల్లపూడి మండలాధ్యక్షుడు తమ్మల శ్రీకుమార్, మండల కోశాధికారి రంగారావు, మాజీ ఎంపిటిసి బొర్రా తిరుపతిరావు లతో పాటు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీస్తు దీవెనలు అందరికీ ఉండాలి:కేశినేని శ్రీదేవి

### ఇస్లాం పేట చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు

విజయవాడ : ఏసుక్రీస్తు యువతకు ప్రత్యేక సందేశం ఇచ్చారని, దాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించి శాంతి, ప్రేమకు నిలయంగా వుంటూ జీవించాలని కేశినేని శ్రీదేవి అన్నారు. పశ్చిమ నియోజకవర్గం 53వ డివిజన్ ఇస్లాం పేటలోని పెద్ద



సత్తార్ వీధిలో గల సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చ్ ప్రార్థనల్లో ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేశినేని శ్రీదేవి మాట్లాడుతూ సు క్రీస్తు చూపిన మార్గంలో నడుస్తూ త్యాగనిరతితో సమాజానికి మేలు చేయాలన్నారు. ఆయన ప్రబోధాలను స్ఫూర్తిగా తీసుకొని మనందరం ముందుకు సాగాలని తెలిపారు. ప్రేమ, క్షమాగుణం, సేవా గుణం అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, 35వ డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ బుదాలి నందకుమారి పాల్గొన్నారు.

## భారీ మెజారిటీతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తాం

### ఎమ్మెల్సీ అరుణ్ కుమార్

నందిగామ, మే 5, మేజర్ న్యూస్:పట్టణంలోని 16 వ వార్డుకు చెందిన 10 కుటుంబాలు, వీర్లపాడు గ్రామానికి చెందిన 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి చేరిన వారికి ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ కండువా కప్పి ఆహ్వానించారు.పార్టీల చేరిన వేముల చిన్న వీరయ్య, వేముల శ్రీనివాస్, వేముల సాయి తేజ, అచ్చి శ్రీను, దివ్వెల రాంబాబు, ఉప్పుతోళ్ళ శ్రీను



తదితరులకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ బీసీలకు ఆత్మగౌరవం కల్పించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నందిగామలో బీసీ సామాజిక వర్గానికి చెందిన వడ్డెరలకు మున్సిపల్ ఛైర్ పర్సన్ గా అవకాశం కల్పించాం అన్నారు.వడ్డెరలను తెలుగుదేశం పార్టీ ఓటు బ్యాంకుగా వాడుకొని వదిలేస్తే వడ్డెర కులానికి ఉన్నత పదవులు కల్పించింది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ లంటే వెనుకబడ్డ కులాలు కాదని వెన్నుముక కులాలుగా భావించి వారి సంక్షేమానికి, అభివృద్ధికి జగనన్న ప్రభుత్వం ఎన్నో పథకాలను చేపట్టింది.రానున్న ఎన్నికల్లో నందిగామలో మరోసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తాం,ప్రతి ఇంటికి మేలు చేసిన జగనన్నకే ప్రజల మద్దతు ఉందన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు .

# రైతుల పక్షపాతి సీఎం జగన్: సామినేని

-చంద్రబాబు హయాంలో రాష్ట్రం ఎటువంటి అభివృద్ధి సాధించలేదు
-జగనన్న పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెట్టింది
-సామినేని ఎన్నికల ప్రచారానికి అపూర్వ స్పందన

జగ్గయ్యపేట, మే 5, మేజర్ న్యూస్: అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా మేనిఫెస్టో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విడుదల చేశారని ముఖ్యంగా మహిళలు, రైతుల పక్షపాతిగా వారికి మేలు చేసే ఎన్నో హామీలు ఇచ్చారని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు.జగ్గయ్యపేట నియోజకవర్గం,



నందిగామ మండలం, కొనతమాత్మకూరు, దామలూరు, తొర్రగుడిపాడు గ్రామాల నందు ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వారికి ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ గతంలో చాలా చోట్ల గ్రామపంచాయతీ భవనాలు శిథిలా వ్యవస్థకు చేరి కూలి పోయే స్థితిలో ఉండేవి అని,నేడు ఆధునిక సౌకర్యాలతో కూడిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్లు ప్రతి



గ్రామంలో నిర్మించిన విషయం ప్రజలు గమనించాలి అన్నారు. అంతే కాకుండా ప్రతి గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని అన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోని గ్రామాలు నేడు జగనన్న ప్రభుత్వంలో పరుగులు పెడుతున్నాయని అన్నారు. అన్ని వర్గాల వారికి నేడు జగనన్న పాలనలో మంచి స్థానం కల్పించారు అని చెప్పారు. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అంటూ జగన్మోహన్ రెడ్డి అందరికీ ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. మీకు మంచి జరిగితేనే జగనన్న ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో గ్రామాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దమ్మ బాగున్నావా, పెద్దయ్య బాగున్నావా, హారికమ్మ ఆప్యాయత పలకరింపు

పెడన, మేజర్ న్యూస్:ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వైయస్సార్సీపి ప్రజా దీవెన కార్యక్రమంలో పెద్దమ్మ బాగున్నావా, పెద్దయ్య బాగున్నావా, అని జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఉప్పాల హారికమ్మ ఇంటింటికి తిరుగుతూ ఆప్యాయతగా పలకరింపుతో మండే ఎండని సైతం లెక్కచేయకుండా వడగాలిలో ప్రచారం నిర్వహించటం పై ఓటర్లు ఆమె ఓర్పు సహనాలకు ఆశ్చర్యం వ్యక్తం చేస్తు న్నారు. ఈ మేరకు పట్టణంలో గల 14వ వార్డులో ప్రజా దీవెన కార్యక్రమాన్ని ఉప్పాల హారిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందయా లేదా అని అడుగుతూ ముందుకు సాగుతున్నారు. సంక్షేమ పథకాలను లబ్ధి పొందిన ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి శాసనసభ్యుడు ఉప్పాల రమేష్ ను పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరును అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి కౌన్సిలర్లు, నాయకులు ,కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.





# పెన్షన్‌దారులతో జగనన్న రాక్షస క్రీడ-తంగిరాల సౌమ్య

నందిగామ, మే 5, మేజర్ న్యూస్ :పెన్షన్ల పంపిణీపై జగన్ ప్రభుత్వం పన్నిన పన్నాగం వల్ల వృద్ధులు, వికలాంగులు తీవ్ర కష్టాలు పడుతున్నారని నందిగామ అసెంబ్లీ కూటమి అభ్యర్థి తంగిరాల ఆరోపించారు. ఆదివారం



నందిగామ శివారు హనుమంతపాలెం గ్రామంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వంశపారపర్యంగా తాతముత్తాతలు ఇచ్చిన ఆస్తుల తాలూకా పాస్‌పుస్తకాలపై జగన్‌రెడ్డి బొమ్మ వేయించుకొని ఆస్తి పత్రాలను జిరాక్స్ కాపీలుగా మార్చడం దుర్మార్గమన్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టంతో రైతులకు ఎలాంటి రక్షణ ఉండదని తెలిపారు. ఈసారి జగన్ గెలిస్తే ప్రభుత్వ ఆస్తులను, సచివాలయాన్ని తనఖాపెట్టినట్లు రైతుల భూములను కూడా తాకట్టు పెడతారని తెలిపారు. మీకు తెలియకుండానే మీ భూములను అమ్మేస్తారని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండో సంతకం ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ రద్దుపై పెట్టి రైతులకు చంద్రబాబు ఉపశమనం కల్పిస్తారని హామీ ఇచ్చారు. స్థానిక సార్వత్రిక ఎన్నికల్లో అసెంబ్లీకి తనకు, పార్లమెంట్ అభ్యర్థిగా కేశినేని శివనాథ్ (చిన్ని)కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలను సంపన్నులను చేయడమే చంద్రబాబు లక్ష్యం

**6వ డివిజన్లో ఎన్నికల ప్రచారంలో గద్దె క్రాంతి**

విజయవాడ తూర్పు,మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని పేదలను సంపన్నులను చేయడమే మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యమని జనసేన, బీజేపీ బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తనయుడు గద్దె క్రాంతి కుమార్ అన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 6వ డివిజన్ పరిధిలోని నిమ్మతోట సెంటర్ కొండ ప్రాంతంలో ఆదివారం ఉదయం గద్దె రామమోహన్ తనయులు గద్దె క్రాంతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన, బీజేపీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్ళి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల గురించి, వాటి వల్ల జరిగే లబ్దిని గురించి విపులంగా కరపత్రాలను అందచేసి వివరించారు. ఈ



సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జనసేన, బీజేపీ, టీడీపీ కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి పక్కా ప్రణాళిక చంద్రబాబు



నాయుడు దగ్గర ఉందన్నారు. రాష్ట్రంలోని ఉన్న 20 లక్షల మంది ఉద్యోగాలను భర్తీ చేసేందుకు చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటార న్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.3 వేలు ఆర్థిక సహాయం అందచేస్తామన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 చొప్పున సంవత్సరానికి రూ.18000లు ఇస్తారని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడంతో పాటుగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలెండర్లను ఉచితంగా అందచే స్తామని చెప్పారు. తల్లికి వందనం పేరుతో చదువుకునే ప్రతి విద్యార్థికి రూ.15000 చొప్పున ఎంత మంది విద్యార్థులు ఉంటే అంత మందికి ఈ పథకంలో భాగంగా విద్యార్థి తల్లి బ్యాంక్ ఎకౌంట్ కు నగదు జమ చేస్తామని చెప్పారు. బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అండగా ఉంటామని చంద్రబాబు నాయుడు స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. తెలుగుదేశం పార్టీ హాయంలోనే కొండ ప్రాంతాలు అభివృద్ధి చెందాయని చెప్పారు. ఇంటింటికి మంచినీటి కుళాయి కనెక్షన్ ఇచ్చి ప్రజల దాహార్తిని తీరుస్తామన్నారు. ఈ పథకాల వల్ల రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో జనసేన, బీజేపీ బలపరిచిన తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన ్, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పదాల గంగాధర్, పల్లి దుర్గా ప్రసాద్, పాటిబండ్ల శ్రీను, నక్కా అప్పలరాజు,



మొకర సోమినాయుడు, మచ్చి రామినాయుడు, రాచమల్ల రాము, ఎచ్చర్ల అనిల్, మొకర రామారావు, వడ్డేపల్లి కేశవ్, కోరాడ రాము, సీరా ప్రసాద్, నూతక్కి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి గొల్లపూడిలో టీడీపీలోనికి భారీగా చేరికలు

టీడీపీలో చేర్చుకున్న మైలవరం తెదేపా కూటమి అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్

విజయవాడ రూరల్, 5.5.2024,మేజర్ న్యూస్:విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి పలువురు నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఉదయం తెలుగుదేశం పార్టీలో చేరారు. మైలవరం తెలుగుదేశం పార్టీ మహా కూటమి అభ్యర్థివసంత వెంకట కృష్ణ ప్రసాద్ వారందరికీ పసుపు కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలో



చేర్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు సమక్షంలో కొలకలూరి రవి ఆధ్వర్యంలో దాదాపు 50 కుటుంబాలకు పైగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, పేదల సంక్షేమం నారా చంద్రబాబు నాయుడు పాలనలోనే సాధ్యమని పేర్కొన్నారు. మహాకూటమి మేనిఫెస్టోలో పేర్కొన్న సూపర్ సిక్స్ పథకాల వల్ల పేదలందరికీ మంచి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అంతఃకరణ శుద్ధితో నెరవేరుస్తాం: మొండితోక బ్రదర్స్

**మేనిఫెస్టో విడుదల చేసిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్**

నందిగామ,మే5,మేజర్‌న్యూస్:వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు మరలా గెలవబోతున్నారు. ఈ తరుణంలో రానున్న ఐదేళ్లలో డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు నియోజకవర్గ ప్రజలకు ఏమేమి చేయబోతున్నారో నియోజకవర్గం ఏ విధంగా అభివృద్ధి చేస్తారో అనేది ఈ



మేనిఫెస్టోలో పొందుపరిచామని ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ తెలిపారు. పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతూ ఐదేళ్ల కాలంలో మొండితోక జగన్ మోహన్ రావు నందిగామ నియోజకవర్గ ప్రజల కోసం ప్రణాళికలు రూపొందించాం. వేదాద్రి ఎత్తిపోతల పథకం మరమ్మత్తులు చేయించి పూర్తిస్థాయిలో రైతులను వినియోగంలోకి తీసుకురావడంతో పాటు నాలుగు కొత్త మోటర్లు ఏర్పాటు చేయడంవెంకటమ్మ కట్ట ఎత్తిపోతల పథకం గుడిమెట్ల పేజ్ త్రీ ఎత్తిపోతల పథకం నిర్మాణానికి కృషి చేయడం,కృష్ణానది నుండి వేర్వేరు పైప్లైన్ల ద్వారా కంచికచర్ల మరియు వీరులపాడు మండలాలకు ఇంటింటికి రక్షిత మంచినీటి పథకం ఏర్పాటు చేయడం. నందిగామ పట్టణంలో నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని నందిగామ వైద్య కళాశాలగా అభివృద్ధి చేయటం,నందిగామ పట్టణంలో ఇంటింటికి ఉచితంగా మంచినీటి కులాయి కనెక్షన్ ఏర్పాటు చేయడం,నందిగామ పట్టణంలోని అనాసాగరం నుంచి అంబరుపేట బైపాస్ వై జంక్షన్ వరకు ఉన్న రహదారిని నాలుగు లైన్లుగా అభివృద్ధి చేసి డివైడర్లు సెంట్రల్ లైటింగ్ గ్రీనరీ ఏర్పాటు చేయటం,నందిగామ పట్టణ సమీపంలో ఆటోనగర్ మరియు కంచికచర్ల సమీపంలో లారీ స్టాండ్ ఏర్పాటు చేయడం,నందిగామ పట్టణంలో ప్రజలకు ఆహ్లాద వాతావరణం అందించేలా పార్కు మరియు క్రీడా మైదానం ఏర్పాటు చేయటం,ఈనాం భూములు 22 ఏ పరిధిలో భూములు నిషేధిత జాబితా నుండి తొలగించడం రైతుపేట చెరువు బజార్ మరియు డివిఆర్ కాలనీ ప్రజలకు పట్టాలు మంజూరు చేయడం,నిరుద్యోగ యువతకు నందిగామ పట్టణంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి ఉచితంగా శిక్షణ అందించడం,కంచికచర్ల చెరువును మంచినీటి చెరువుగా మార్చి చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం,చందర్లపాడు మరియు కంచికచర్ల మండలాల పరిధిలో కృష్ణ నదిలో ప్రత్యేకంగా పాయలు ఏర్పాటు చేసి ఎత్తిపోతల పథకాల నిర్వహణకు సరిపడా కృష్ణా జిల్లాలను మళ్లించటం,నియోజకవర్గానికి రెండు వైపులా ఉన్న కృష్ణా మునేటి నదుల నుంచి నీరు వృధాగా పోకుండా అవసరమైన చోట చెక్ డ్యాంలను నిర్మాణం చేయడం,కీసర నుంచి నందలూరు మీదుగా వీరులపాడు వెళ్లే రహదారిని విస్తరించి అభివృద్ధి చేయుట,కంచికచర్ల పట్టణంలో మూడు మంచినీటి ట్యాంకులు అంబేద్కర్ కాలనీ మోడల్ కాలనీ డివిఆర్ కాలనీలో నిర్మించుట,కంచికచర్ల చందర్లపాడు అల్లూరు పెండ్యాల గ్రామాల్లో ప్రభుత్వ ఆసుపత్రిని ముప్పై పడకల ఆసుపత్రిగా అభివృద్ధి, నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లోని హిందూ ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం క్రిస్టియన్ మైనార్టీలకు శాశ్వత స్మశాన వాటికలు ఏర్పాటు చేయడం మరియు అభివృద్ధి పనులు చేయడం వంటివి ఉన్నాయన్నారు.

## అభివృద్ధిచేశామ..ఒక అవకాశమివ్వండి

**దేవినేని అవినాష్**

విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్: గాయత్రి నగర్ రాధ మాధవ్ అపార్ట్మెంట్ వాసులు తో జరిగిన ఆత్మీయ సమావేశం లో తూర్పు నియోజకవర్గ వైసిపి



అభ్యర్థి దేవినేని అవినాష్,,కేశినేని హైమ పాల్గొన్నారు. స్థానిక అపార్ట్మెంట్ వాసులకు ఏ చిన్న సమస్య వచ్చిన అండగా ఉంటామని,దానిని పర్సనల్ గా తీసుకొని పరిష్కారం చేస్తామని హామీఇచ్చారు. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశాం,ప్రజలకు కావలసిన అన్ని మౌలిక వసతులు సమకూర్చాం,పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్ చుట్టూ ప్రక్కల అనేక రోడ్లు వేశాం,ఇక్కడ పార్క్ నీ అభివృద్ధి చేశాం,అభివృద్ధి తో పాటు సంక్షేమ పథకాలు కూడా అందించామని వివరించారు. ప్రజలు ఒక్కసారి అవకాశం ఇస్తే మీకు మరింత సేవ చేసుకుంటామని,రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నన్ను,కేశినేని నాని నీ గెలిపించాలని కోరారు.

# ప్రజా ఆమోదయోగ్యంగా ఎన్డీఏ కూటమి మేనిఫెస్టో - పి. వి. ఫణి కుమార్

ఫోటోరైటప్: 5ఎంటిఎం1

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : వల్లభనేని బాలసౌరి, కొల్లు రవీంద్ర ల గెలుపుతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుంది అని తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పి. వి. ఫణి కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ లోని 83వ ఓటర్ బూతు లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చంద్రబాబు ప్రవేశ పెట్టే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ఎన్డీఏ కూటమి మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి ఎన్నికల గుర్తు గ్లాసు గుర్తుకు ఆరో నెంబరు, ఎన్డీఏ కూటమి మచిలీపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కొల్లు రవీంద్ర ఎన్నికల గుర్తు సైకిల్ కు రెండో నెంబర్ గుర్తు లకు ఓటు వేయాలని క్యాండిడేట్స్ ఎన్నికల నమోదు ఓటరు ప్యాడ్ ల నమూనాతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రవేశపెట్టే పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ కృష్ణ జిల్లా ప్రచార కార్యదర్శి, మచిలీపట్నం




నగర కార్పొరేషన్ 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి.వి. ఫణి కుమార్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించుకుంటే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుంది అన్నారు. ప్రజా ఆమోదయోగ్యంగా కూటమి మేనిఫెస్టో ఉంది అన్నారు. కూటమి మేనిఫెస్టో తో అన్ని వర్గాలకు మేలు జరిగి పరిశ్రమలు, అగ్రికల్చర్, ఆక్వా కల్చర్ లను అభివృద్ధి చేస్తారు అన్నారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయంతో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తారు అని అన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు ఎంతో సుదీర్ఘంగా ప్రజలందరితో ఆలోచన చేసి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల కష్టాలను తెలుసుకుని మేనిఫెస్టో రూపకల్పన చేశారు అన్నారు. రాష్ట్రానికి ఆదాయాన్ని సృష్టించి, ప్రజల అవసరాలను తీర్చడమే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల లక్ష్యంతో పాటు ఎన్డీఏ కూటమి పోటీలో ఉన్న అభ్యర్థుల లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, గంజాల రవికుమార్, కొల్లేరు సత్యనారాయణ, బత్తిన అగస్త్యేశ్వర రావు, కేదరాశి నాగేశ్వరరావు, జి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నా ఎస్సీలు అని చెప్పుకుంటూ

# ఎస్సీలపైనే అట్రాసిటీ కేసులు పెట్టించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్

పెడన మేజర్ న్యూస్‌బీ మాట తప్పను, మడం తిప్పను ,నేను విన్నాను, నేను ఉన్నాను, లాంటి గొప్ప గొప్ప మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నా ఎస్సీలు నా దళితులు అంటూ ఎస్సీలను అణగదొక్కుతూ ఎస్సీలపైనే అట్రాసిటీ కేసులు పెట్టించిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని సమత సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్రబాబు అన్నారు. ఈ మేరకు ఆయన వీరభద్రపురం లో గల కర్ణ భక్తుల కళ్యాణమండపం నందు పాత్రికేయుల సమావేశం లో మాట్లాడుతూ దళితులను నట్టేట ముంచిన వైయస్ జగన్మోహన్ రెడ్డి అనే బుక్ లెట్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్ ఎన్నికల ముందు పాదయాత్రలో నా దళితులు అని హక్కున చేర్చి అధికారం వచ్చిన తర్వాత ఎస్సీ ,ఎస్టీ, బీసీలపై పగబట్టి దళితుల భూములను ఆక్రమించుకుంటమే కాకుండా రాష్ట్రంలో దళితులను హతమార్చాడని అన్నారు. అధికారంలోకి వచ్చిన నాటినుండి దళితులను బిచ్చగాళ్ళగా చూసాడే తప్ప ఏనాడూ కూడా అంబేద్కర్ రాజ్యాంగ బద్ధంగా నడుచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కులానికి చెందిన ఎస్ సి కార్పొరేషన్ పూర్తిగా నిర్వీర్యం చేసి మూడు ముక్కలుగా విభజించారని తెలిపారు .ఇదేమని ప్రశ్నిస్తే ఎస్సీలలో ఎక్కువగా బినామీలు దళారులు ఉన్నారని అందుకే విభజించామని ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణ పాత్రికేయుల సమక్షంలో తెలుపటం దళితుల పట్ల వైసిపి ఎంత నిర్లక్ష్యంగా వహించారో ఇది ఉదాహరణ అని చెప్పారు. దళిత కు అన్యాయం చేసిన ఈ జగన్మోహన్ రెడ్డికి రాబోయే ఎన్నికలలో ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని తెలుపుతూ ఐదు సంవత్సరాలుగా జగన్ పాలనలో దళితులు బిక్కుబిక్కుమంటూ జీవించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో దళితులకు సంబంధించిన 12 వేల ఎకరాల భూమిని జగన్ మోహన్ రెడ్డి తన జగనన్న కాలనీలోకి లాక్కోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. ఈ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన జోగి రమేష్ నియోజకవర్గ అభివృద్ధిని మరిచి దళితులను బెదిరింపులకు గురి చేయడమే కాకుండా



అక్రమాలు ,మడ అడవుల ఆక్రమణలు, గంజాయి ,పేకాట ,ఆయన అడ్డాగా మార్చుకుని వేలకోట్లు సంపాదించారే తప్ప నియోజకవర్గానికి ఆయన చేసింది ఏమీ లేదని అన్నారు. రాష్ట్ర ఆర్థిక నేరగాడు ఈ జగన్మోహన్ రెడ్డిని అతనిపై ఉన్న కేసులు ఏ ముఖ్యమంత్రి పై కూడా లేవని తెలిపారు. పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్ కూల్చడం పట్ల పేదలపై ఈ వైసీపీకి ఏ మాత్రం ప్రేమ ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి అయిన తన తండ్రిపై కూడా రాజకీయం చేస్తూ సొంత బాబాయిని హతమార్చి హంతకులను తన పార్టీలో చేర్చుకున్న ఘనత ఈ జగన్మోహన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. 2019 ఎన్నికల ముందు కేంద్రం మెడలమంచి ప్రత్యేక హెూదా తెస్తా అన్నాడు, రాష్ట్ర ఖజానా నుండి పోలవరం పూర్తి చేస్తానని చెప్పాడు, జలయజ్ఞం నిర్వహిస్తానని అన్నాడు, అమరావతి లోనే అద్భుతమైన రాజధాని కడతానని చెప్పాడు, జాబ్ క్యాలెండర్ పెడతానని అన్నాడు, మెగా డీఎస్సీ ,ప్రభుత్వం ఉద్యోగులకు సిపిఎస్ రద్దు ,25 వేల బ్యాక్లాగ్ పోస్టులు ,ఒక్కొక్క జిల్లాకు ఒక విమానాశ్రయం, వెడల్పాటి రోడ్లు ,విశాఖకు ప్రత్యేక రైల్వే జోన్, కడప స్టీల్ ప్లాంటు, మచిలీపట్నం పోర్టు, బియ్యం మాఫియా కి అడ్డుకట్ట, మైనింగ్ మాఫియా కు అడ్డుకట్ట ,అక్కా చెల్లెమ్మల కోసం సంపూర్ణ మద్యపాన నిషేధం ,ఎంతమంది బిడ్డలు ఉంటే అంతమందికి అమ్మఒడి ,కరెంటు చార్జీలు తగ్గింపు, ఆర్టీసీ చార్జీలో తగ్గింపు, పెట్రోలు డీజిల్ మీద సుంకం తగ్గింపు ,1000 రూపాయలు దాటితే ఆరోగ్యశ్రీ ,ఇలా ఒకటేమిటి అనేక హామీలు ఇచ్చి అన్నిటిని తుంగలోకి తొక్కిన ప్రభుత్వం ఈ వైసీపీ ప్రభుత్వం అని ఏ దేవ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ షిండే ,పట్టణ అధ్యక్షులు కమ్మగంటి బాబు, మండల అధ్యక్షుడు బొడ్డు చినబాబు, గోపి నాగబాబు, కండవల్లి ఏడుకొండలు, తెనాలి సుధాకర్, జల్డుల ఏడుకొండలు, తదితరులు ఉన్నారు.

# రాష్ట్రాన్ని వైసిపి ప్రభుత్వం అన్ని రకాల సర్వనాశనం చేసింది

**-టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)**
**-తూర్పు నియోజకవర్గంలో వైసిపి కి భారీ షాక్**
**-పల్లా సాగర్ ఆధ్వర్యంలో 200 మంది టిడిపిలో జాయినింగ్**
**-వైసిపికి గుడ్ బై చెప్పిన ఈస్ట్ బూత్ కన్వీనర్ జి.ఎ.నాయుడు**
**-6వ, 7వ డివిజన్స్ నుంచి పార్టీ వీడిన కార్యకర్తలు, నాయకులు**
**-వీరందరికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేశినేని శివనాథ్**

విజయవాడ తూర్పు మేజర్‌న్యూస్: వైసిపి ప్రభుత్వానికి, జగన్ కి సమయం దగ్గర పడింది. మే 13వ తేదీ ప్రజా తీర్పుతో వారి తలరాతలు మారిపోతాయని...తాడేపల్లి ప్యాలెస్ బద్దలు కావటం ఖాయమని బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని)



అన్నారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో తూర్పు నియోజకవర్గం 6వ, 7వ డివిజన్స్ నుంచి వైసిపి వీడి తెలుగుదేశం పార్టీలోకి ఆదివారం భారీ చేరికలు జరిగాయి. తెలుగుదేశం నాయకులు, పల్లా సాగర్ ఆధ్వర్యంలో యలమంచిలి రవి యూత్ కి చెందిన వైసిపి ఈస్ట్ బూత్ కన్వీనర్ జి.ఎ.నాయుడు, గులిపల్లి బ్రదర్స్, 7వ డివిజన్ అధ్యక్షుడు పొనుగుపాటి దుర్గరావు , బూత్ కన్వీనర్ అన్నవరపు రాజా,



అన్నవరపు శివపున్నారావు, ఎస్.సింహాచలం తెలుగుదేశం పార్టీ లో చేరారు. వీరికి మద్దతుగా దాదాపు 200 మంది కార్యకర్తలు వైసిపి వీడి...టిడిపి బాట పట్టారు. వీరందరికి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్, ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, తెలుగుదేశం సీనియర్ నాయకులు చెన్నుపాటి శ్రీను పార్టీ కండువాలు కప్పి..సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రతి ఓటర్ మే 13వ తేదీ పోలింగ్ బూత్ లో ఓటు వేసే విధంగా చూడాలని కోరారు. అలాగే ప్రచారంలో టిడిపి సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు వివరించాలని సూచించారు.

అనంతరం నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనే చట్టం తీసుకువచ్చి...ప్రజల ఆస్తులు కొట్టేయటానికి ప్రయత్నిస్తున్నాడు. చంద్రబాబు అధికారంలోకి రాగానే ఆ నల్లచట్టాన్ని రద్దు చేసేందుకు రెండో సంతకం చేయబోతున్నారని చెప్పారు. ఎన్డీయే కూటమి అభ్యర్థుల్ని గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిగా అసెంబ్లీకి పంపిద్దామన్నారు.

### వాకర్స్‌తో ఎమ్మెల్యే అభ్యర్థి

## షేక్ ఆసిఫ్ ఆత్మీయ సమావేశం

విజయవాడ పశ్చిమ,మేజర్‌న్యూస్: పశ్చిమ నియోజకవర్గం.సూర్య దయం.సంధ్యా వేళలో ఆరోగ్యం ఆహ్లాదకరంగా ఉండేందుకు. గాంధీ పార్క్ వాకర్స్ అసోసియేషన్ వారి ఆత్మీయ సమావేశంలో. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ పాల్గొని ప్రతి మనిషి తన ఆరోగ్యానికి కాపాడుకోవడానికి.నడక వ్యాయామం యోగా అనేక మార్గాలు ఎంచుకోవాలని పేర్కొన్నారు గాంధీ పార్క్ అసోసియేషన్ వారు మున్సిపల్ కార్పొరేషన్ పార్కుని.చాలా ఆధునికరణగా చేశారని ప్రజలు ఈ పార్కుని వినియోగించుకోవడం చాలా ఆనందంగా ఉందని చెప్పినారు పండు ముసలి వారి నుండి చిన్న పిల్లల వరకు ఆట వస్తువులు మరియు గ్రీన్ రీ చాలా బాగా చేశారని స్థానిక 37.43వ డివిజన్ కార్పొరేటర్లు మండే పూడి చటర్జీ. మహాదేవ అప్పాజీ రాష్ట్ర జైన్ కార్పొరేషన్ చైర్మన్. మనోజ్ కొటారి గారిని అభినందించారు. జరగబోవు ఎన్నికల్లో. అందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరినారు. కార్యక్రమాన్ని నిర్వహించిన అసోసియేషన్. అధ్యక్షులు. మహమ్మద్ అన్వర్. సెక్రటరీ. పోతిన శీను. భాష. సుభాని చోటు. అజ్మల్ ఖాన్. ఎండి ఇర్ఫాన్. భాస్కర రావు. ఖా యుమ్. సుమారు వందల మంది వాకర్సు పాల్గొన్నారు.





## కూటమి అభ్యర్దులను గెలపించండి

విజయవాడసెంట్రల్ ,మేజర్‌న్యూస్:సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని 30 వ డివిజన్ మద్యకట్ట బుడమేరు వంతెన వద్ద నుండి సెంట్రల్ నియోజకవర్గ ప్రజలకు ఉమన్న రావాలి సెంట్రల్ గెలవాలి అంటూ పాదయాత్రగా ప్రతి ఇంటికి తిరుగుతూ కరపత్రాల ద్వారా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ యువనాయకులు బొండా సిద్దార్ధ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొండా సిద్దార్థ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జనసేన బీజేపీ ప్రకటించినటువంటి మినీ మేనిఫెస్టో ఆరు



పథకాలను ప్రజలకు చేరువయ్యేలా చేయడం ప్రతినిత్యం ప్రజల్లో ఉంటూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎలా మేలు జరిగింది ఈ వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చినాక ప్రజలు ఏ విధంగా నష్టపోయింది ప్రజలకు వివరించారు.ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించేలా, ఆర్థికంగా పేదలను సుసంపన్నులను చేసేలా అన్ని వర్గాలకు భరోసా కల్పిస్తూ, ఆచరణాత్మకమైన పథకాలను తెలుగుదేశం పార్టీ ప్రకటించింది బొండా సిద్ధార్థ తెలిపారు.జరగనున్న ఎన్నికల్లో బొండా ఉమాని అసెంబ్లీకి,కేశినేని శివనాథ్ (చిన్ని)ని పార్లమెంటుకి పంపించాలని మీ అమూల్యమైన ఓటు సైకిల్ గుర్తుపై వేసి వారిని అఖండ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బొండా వంశీ మోహన్, చౌదరి సూర్యనారాయణ, లక్కంరాజు శ్రీనివాసరాజు, గరిమెళ్ళ చిన్న, కోటేశ్వరమ్మ, రెడ్డి శంకర్, కరణం రమణ, వేపాడ వెంకటరమణ, లక్కిశెట్టి కనకారావు, ,మరియు బిజెపి జనసేన టిడిపి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మదీనా మసీద్ హమ్ జియాలో ప్రార్ధనలు చేసిన ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్

విజయవాడ : పశ్చిమ నియోజకవర్గం 56వ డివిజన్ పాత రాజరాజేశ్వరి పేటలోని జెండా చెట్టు సెంటర్ నందు గల మదీనా మసీద్ హమ్ జియాలో టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్, బిజెపి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి తనయుడు యలమంచిలి కౌశిక్ తో కలిసి ఆదివారం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మసీదు సెక్రటరీ ఎమ్.డి.రబ్బానీ షరీఫ్, జాయింట్ సెక్రటరీ యూసఫ్ షరీష్, కమిటీ మెంబర్ మస్తాన్, షేక్ షబ్బీర్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ అల్లా దీవెనలు అందరిపై వుండాలని ప్రార్థించినట్లు తెలిపారు.



# కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అమరావతిని కాపాడుకోవాలి

**-రాజధానిని కాపాడుకుంటే మన పిల్లల భవిష్యత్తును రాజధాని కాపాడుతుంది**

**-5వ డివిజన్లో ఎన్నికల ప్రచారంలో తూర్పు నియోజకవర్గ గద్దె రామమోహన్**

విజయవాడ తూర్పు ,మేజర్న్యూస్: ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో కులం, మతం, రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ ఆలోచించి మన రాష్ట్ర రాజధానిగా అమరావతిని కాపాడుకోవడానికి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని తూర్పు నియోజకవర్గం అభ్యర్ధి గద్దె రామమోహన్ అన్నారు. రాజధానిని మనం కాపాడుకుంటే మన పిల్లల భవిష్యత్తును రాజధాని కాపాడుతుందని ఆయన చెప్పారు.తూర్పు నియోజకవర్గ పరిధిలోని 5వ డివిజన్ పోలీస్ స్టేషన్ పక్కన విజయనగర్ కాలనీ రామాలయం పరిసర ప్రాంతాల్లో ఆదివారం ఉదయం జనసేన, బీజేపీ బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు,



ఎంపీగా పోటీ చేస్తున్న కేశినేని శివనాథ్కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆయన కోరారు.

ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు పనులు లేక అవస్థలు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి



నెలా ఒకటో తేది అందాల్సిన పెన్షను అందకపోవడంతో వారు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వైఎస్. జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాల వల్ల రాష్ట్రంలోని ప్రతి వర్గం ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటుందని చెప్పారు. రాజధానిని అభివృద్ధి చేసుకుంటే భవన నిర్మాణ కార్మికులకు, రోజు వారి కూలీలకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. అమరావతి రాజధాని అని అసెంబ్లీలో చంద్రబాబునాయుడు ప్రకటించిన తర్వాత విజయవాడ నగరం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. ఇప్పుడు విజయవాడ నగరంలోని ప్రధాన రహదారుల్లో ఎస్ఈడీ విద్యుత్ లైట్లతో వెలుగుతోందని అంటే అని చంద్రబాబు నాయుడు చలవేనని అన్నారు. ఎయిమ్స్ వల్ల ఎంతో మంది యువతకు ఉద్యోగాలు వచ్చాయని, ఇంజనీరింగ్ కళాశాలలను విజయవాడ చుట్టూ ఏర్పాటు చేశారంటే అది రాజధానిగా అమరావతిని ప్రకటించడం వల్లనేనని అన్నారు. రాజధానిగా అమరావతిని కాపాడుకుంటే మరిన్ని విద్యాసంస్థలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ఏర్పాటు చేస్తారని చెప్పారు. రాజధాని అమరావతిని మనం కాపాడుకుంటే మన పిల్లల భవిష్యత్తును రాజధాని కాపాడుతుందని గద్దె రామమోహన్ అన్నారు. రాజకీయాలు, కులాలు, మతాలకు అతీతంగా రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేసుకునేందుకు అందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాల్సిందిగా గద్దె రామమోహన్ కోరారు.

బీజేపీ తూర్పు నియోజకవర్గ నాయకులు పోతంశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల కనీస అవసరాలు అయిన తాగునీరు, డ్రైనేజ్ సౌకర్యాన్ని కల్పించడంలో కూడా వైఎస్సార్సీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. ఇసుక సరఫరా లేకపోవడం వల్ల భవన నిర్మాణ కార్మికులు జీవనోపాధి కూడా కష్టంగా మారిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, జనసేన, టీడీపీ బలపరిచిన తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో నందిపాటి దేవానంద్ కుమార్, అల్లివిల్లి రామకృష్ణ, పాలవలస కోటేశ్వరరావు, దట్టెం దుర్గా ప్రసాద్, కోడూరు సుబ్రమణ్యం, కెనడీ, నర్రా కిషోర్, షేక్ షరీఫ్, లవంగి మరియమ్మ తదితరులు ఉన్నారు.



# సంక్షేమ పాలన త్వరలో సాకారం..

**మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి**

కృత్తివెన్ను మే 5 మేజర్ న్యూస్. సంక్షేమ పాలన త్వరలో సాకారం కాబోతుందని గత పాలనకు భిన్నంగా సంక్షేమ అభివృద్ధి రెండు కళ్ళుగా పరిపాలన జరిగించేందుకు మీరందరూ ఆశీర్వదించాలని మచిలీపట్నం



పార్లమెంటు జనసేన అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, పెడన నియోజవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ కోరారు. ఆదివారం మండలంలో లక్ష్మీపురం, పల్లిపాలెం నిడమర్రు, చిన్న గొల్లపాలెం, తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారం మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి విజయాన్ని అందించి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో ఉంచే విధంగా మీరందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గత పాలన కంటే భిన్నంగా సంక్షేమం మరియు అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా పరిపాలన అందించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి మేనిఫెస్టో లో పొందుపరిచిన ప్రతి అంశాన్ని తప్పక నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ప్రతి మహిళకు ఆర్థిక స్వాలంబన కల్పించే విధంగా కృషి చేస్తామన్నారు. అన్ని వర్గాల ప్రజలు వైసిపి ప్రభుత్వం లో మోసపోయాయని రాబోయే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించడం తధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బూరగడ్డ వేదవ్యాస్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఒడుగు తులసిరావు, ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, జనసేన మండల కన్వీనర్ పాశం నాగమల్లేశ్వరరావు, బిజెపి మండల కన్వీనర్ యేసు రాజు, నాయకులు నెక్కంటి భాస్కరరావు, చేకూరి భాస్కరరావు, పుప్పాల చిట్టిబాబు, బస్వాని బంగారు రాజు, బోర్ర ఏడుకొండలు, దాసరి బాలజేసు, పాలపర్తి ప్రకాష్, తాతాజీ, నడకుదటి ఆంజనేయులు, కూనసాని శ్రీనివాసరావు, యాదవ రెడ్డి కొండ, సాధనాల బాబ్జి, నాగిడి చెన్నకేశవరావు, అందే పెద్దకాపు, యాళ్ల రాజబాబు, కరీంశెట్టి చిన్నారి, సాన రాంబాబు, తమ్ము మురళి, కూనసాని చిన్న, పిన్నింటి రాంబాబు, బొడ్డు బాలకృష్ణ, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# విస్తృతంగా ఎన్నికల ప్రచారంలో మండల అధ్యక్షులు వీరంకి వీరస్వామిన్

నందిగామ, మే 5, మేజర్ న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా గత పది రోజులుగా నందిగామ మండలంలోని గ్రామాలలో టిడిపి మండల అధ్యక్షులు వీరంకి వీరాస్వామిన్ ప్రతి గడపకు వెళ్లి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అబ్యర్ది కేశినేని శివనాద్ చిన్ని, నందిగామ నియోజకవర్గ ఎం.ల్. ఏ అబ్యర్ది తంగిరాల సౌమ్య విజయం కోసం ప్రతి గడప గడపకు వెళ్లి కరపత్రాన్ని అందజేసి పూర్తిగా వివరిస్తున్నారు. ఆదివారం నాడు పెద్దవరం గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ, జనసేన నాయకుల మరియు కార్యకర్తలతో కలిసి కాలనీలలో పర్యటిస్తూ గడప, గడపకు వెళ్లి విస్తృతంగా ప్రచారం చేసి సూపర్ సిక్స్ మేనిఫెస్టో ను వివరించి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా గులాం గౌస్ జన్మదిన వేడుకలు

నందిగామ, మే 5, మేజర్ న్యూస్: గౌస్ డ్రైవింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ పటాన్ గులాం గౌస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం గౌస్ మిత్రమండలి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు సజ్జన్ రావు తో పాటు పలువురు పట్టణ ప్రముఖులు గౌస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గౌస్ గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలను, పేదలకు ఎన్నో సందర్భాల్లో సేవ చేశారని కొనియాడారు. అనంతరం పేదలకు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గౌస్ డ్రైవింగ్ స్కూల్ సిబ్బంది, రెడీమేడ్ షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నగరాల ఆత్మీయ కలయిక

విజయవాడ పశ్చిమ , మేజర్ న్యూస్:విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు పిళ్లా రవి గారి ఆధ్వర్యంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వై.యస్.ఆర్ సి.పి శాసనసభ అభ్యర్థి. షేక్ అసిఫ్ గారు మరియు విజయవాడ పార్లమెంటు అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాన్ని) గెలుపు కొరకు చిట్టినగర్ లో విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో నగరాల ఆత్మీయ కలయిక ఏర్పాటు చేయడమైనది.. ఈ



కార్యక్రమంలో ఆసిఫ్ మాట్లాడుతూ. జగన్మోహన్ రెడ్డి మన నగరాల కులస్తులకు. బీసీలో చేర్చడం.నామినేట్ పదవులు. సంక్షేమం అభివృద్ధి ఈ ప్రభుత్వం చేసిందని కొనియాడినారు. పోతిన వెంకట మహేష్,మాట్లాడుతూ. రేపు జరగబోవు ఎన్నికలు పెత్తందారుడు పేదవారికి. యుద్ధం అని చెప్పారు మన నగరాల కులస్తులు అందరూ ఏకతాటి మీదకు వచ్చి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో ఆసిఫ్ గారిని గెలిపించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో. కొరగంజి వెంకటరమణ, తొత్తడి భరత్ కుమార్, తమ్మిన శ్రీనివాసరావు, తమ్మిన రఘుబాబు, పిళ్లా సూరిబాబు (జగ్గు), కొరికాని నాగేశ్వరరావు (నాగు), పిళ్లా సూరిబాబు, దాసిన అప్పలస్వామి (యేసు), సుకాసి భాను, పోతిన రమేష్ మరియు నగరాల కుల పెద్దలు పాల్గొన్నారు.



# అంతా మా ఇష్టం...

**-మద్యం దుకాణాల్లో అమ్మకం దారుల పని తీరు**
**-బాగా చేతివాటం ప్రదర్శిస్తున్నారు అనే విమర్శలు**

కంచికచర్ల మే 5 మేజర్ న్యూస్: ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న అమ్మకం దారులు వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి మండల కేంద్రంలోని షాపులలో ఏం బ్రాండ్లు ఉన్నాయి అని అడిగితే ఇచ్చింది తీసుకో లేకపోతే పక్కకు జరుగు అంటూ దురుసుగా వ్యవహరిస్తున్నారు. అదేమంటే అంత మా ఇష్టం మీకు చెప్పాల్సిన అవసరం లేదని మద్యం బాబులను బెదిరిస్తున్నారు. మంచి బ్రాండ్లను దాచిపెట్టి నాసి రకం మందు మాత్రమే అమ్మకాలు జరుపుతున్నారు.వారికి నచ్చిన వ్యక్తులకు మాత్రం మంచి బ్రాండ్లు ఎన్ని కావాలంటే అన్ని ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారని సర్వత్రా విమర్శలు వస్తు న్నాయి.వీరిపై ఎవరి అజమాయిషి లేకపోవడంతో వారు ఆడింది ఆట పాడింది పాటగా సాగుతుంది. ఏ ఏ రకం మద్యం ఉంది అనే వివరాలు తెలిపే స్టాక్ బోర్డు పెట్టిన దాఖలాలు లేవు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ఉన్న బ్రాండ్లు కూడా మండల కేంద్రంలో లేకపోవడం దురదృష్టకరమని పలువురు వాపోతున్నారు. ప్రతి సీసా పై ఎంఆర్పి ధర కంటే అధిక రేట్లు తీసుకుంటున్నారు. అదేమంటే గవర్నమెంట్ రేట్ అంతే పక్కకు జరుగు అని గాంబీర్యం ప్రదర్శిస్తున్నారు. మద్యం సీసా కొనుగోలు చేసిన వారు ఇచ్చిన డబ్బులకు తిరిగి 10,20 రావాల్సి ఉంటే ఇచ్చే పని లేదు. అదేమని చిల్లర అడిగితే చిల్లర లేదు కాసేపు



ఉండని గంటల తరబడి నిలబెడతారు. అదేమని అడిగితే మందు సీసా తీసుకొని చిల్లర మార్చుకురా అంటూ గదమాయిస్తారు.దీంతో చేసేది లేక రావలసిన చిల్లర వదిలేయాల్సిన పరిస్థితులు దాపురించాయి అని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మద్యం దుకాణాల్లో దీర్ఘకాలికంగా పనిచేస్తున్న వారు మంచి చేతివాటం ప్రదర్శిస్తున్నారు. అదేమంటే పేరెన్నిక కలిగిన బ్రాండ్లను తనకు తెలిసిన వారికి బంధువులకు కేసులు అప్పగించి అధిక ధరలకు మద్యం అమ్మకాలు చేయటం బహిరంగ రహస్యమే. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన అప్పటినుండి మనిషికి ఒక బాటిల్ మాత్రమే అమ్మకాలు జరుగుతున్నాయి. అందరు రాజకీయ నాయకులు మాత్రం వారికి కావాల్సిన వ్యక్తులకు ఎన్ని కావాలంటే అన్ని మద్యం సీసాలు ఇవ్వడం విశేషం. ఇలా ఒక్కొక్కరికి ఒక్క బాటిల్ అమ్మకాలు జరిగినప్పటికిని 7:30 నిమిషాలు నుండి 8:30 లకే షాపులు మూసేస్తున్నారు. ఒక్కో రోజైతే ఇంకా ముందే షాపులు మూసేస్తున్నారు. అదే మన అడిగితే స్టాకు గత సంవత్సరం ఈ తేదీ కి జరిగిన అమ్మకాలకీ ఈరోజమ్మకాలకి సరిపోయిందని సాకు చెబుతున్నారు.గత ఏడాది నిబంధనలు లేకుండా అమ్మకాలు జరిగితే ఇప్పుడు ఒక్కొక్కరికి ఒక్కొక్క సీసా ఇస్తుంటే అంతటి అమ్మకాలు ఎలా జరుగుతాయని పలువురు ప్రశ్నిస్తున్నారు. మిగిలిన స్టాకు ఎక్కడికి వెళ్తుంది,ఆంతర్యం ఎక్కడుంది, అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.మద్యం అమ్మకం దారులకు మాత్రం అక్రమ సంపాదనకు ఎన్నికల నిబంధనలు బాగా ఉపయోగపడుతున్నాయని వాదనలు వినిపిస్తున్నాయి.

## కోటయ్య కమిటీతో రైతులకు వాతలు

### ఎమ్మెల్యే అనిల్ కుమార్

మొవ్వ మేజర్ న్యూస్: 2014 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి వస్తే మొదటి సంతకం రైతు రుణమాఫీ ఫైల్ పై పెడతానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక రుణమాఫీ ఫైల్ పై సంతకం



చేయకుండా రుణమాఫీ తగ్గించేందుకు కోటయ్య కమిటీ వేసి రైతాంగానికి వాతలు పెట్టిన సంగతి రాష్ట్ర ప్రజలు ప్రజలకు గుర్తుందని స్థానిక శాసనసభ్యులు, పామర్రు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కైలే అనిల్ కుమార్ విమర్శించారు. ఆదివారం మండల పరిధిలోని కూచిపూడి, గూడపాడు, మొవ్వ మొవ్వపాలెం వేములమడ కొండవరం, కోసూరు, పెదముత్తేవి, కోసూరు, కాజా గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసి గురువుగారు ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలను మోసం చేయడమే ధ్యేయంగా పెట్టుకున్నారని విమర్శించారు. రైతు రుణమాఫీ, డ్వాక్రా అక్కచెల్లెమ్మలు రుణమాఫీ, బాబు వస్తే జాబు వస్తుందని జాబు ఇవ్వకపోతే నిరుద్యోగ భృతి ఇస్తానని 650 హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను మోసం చేసిన విషయం గుర్తుందన్నారు. ఈనెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మరలా సూపర్ సిక్స్ అంటూ కొత్త మోసానికి చంద్రబాబు తెర లేపారని ఎద్దేవ చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హాయంలో పేద ప్రజలకు చేసింది శూన్యమని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ 99% పూర్తి చేసిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని అన్నారు.

## అవినాష్‌ని గెలిపించండి-సోదరీ క్రాంతి

విజయవాడ కృష్ణలంక , మేజర్ న్యూస్: విజయవాడ తూర్పు నియోజకవర్గం లో కాలమని, బెట్టింగులు, సెక్స్ రాకెట్లు, గంజాయి,వంటి వ్యాపారం చేసే ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తూర్పు నియోజకవర్గం ప్రజలు ఒద్దు అంటూ



నిర్ణయం తీసుకున్నార నీదేవినేని అవినాష్ సోదరీ క్రాంతి అన్నారు. ఆదివారం తూర్పు నియోజకవర్గం పరిధిలోని కృష్ణలంక 21 వ డివిజన్ లో ఎన్నికల ప్రచారం చేస్తూ తమ అమూల్య మైనా ఓటు ఫ్యాన్ గుర్తు పై వేసి అవినాష్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ పుప్పాల కుమారి, రాజ మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసిపి హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి: ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు

నందిగామ, మే 5, మేజర్ న్యూస్: ఎన్నికలలో ప్రచారంలో భాగంగా ఆదివారం నాడు చౌటపల్లి , గూడెం మాధవరం, కొడవటికల్లు, పొన్నవల్లి గ్రామాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న మేనిఫెస్టోకే ప్రజల విశ్వసనీయత ఉందన్నారు.చంద్రబాబు బూటకపు మాటలను ప్రజలు నమ్మరు .జగనన్న పాలనలో.... మీ కుటుంబానికి ఎంత మంచి జరిగిందో చూడండి అన్నారు.చంద్రబాబు హయాంలో మీ కుటుంబానికి ఏం జరిగిందో ఆలోచించండి ఎవరు మంచి చేశారో వారినే ఆశీర్వదించండి.జగనన్న పాలనలో మీ ఇంటికి వచ్చి వాలంటీర్లు సేవలు అందించారు.చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీల సభ్యుల ఇళ్ల చుట్టూ మీరు తిరిగారా అని ప్రశ్నించారుజగనన్న హయాంలో మీ గ్రామంలో ఎంత మందికి ఇళ్ల పట్టాలు వచ్చాయో చూడండి.జగనన్న కాలనీలలో ఎన్ని ఇళ్ళు కడుతున్నారో చూడాలన్నారు.చంద్రబాబు నాయుడు మీ గ్రామంలో.... ఏమైనా ఇళ్ల పట్టాలు ఇచ్చాడా.... ఆలోచించండి.... తెలుగుదేశం పార్టీ మీకు, మీ కుటుంబాలకు మీకు చేసిన మేలు ఏంటో చూడండి అన్నారు.ఫ్యాను గుర్తుకు ఓటెయ్యండి జగనన్నను గెలిపించండిమరొకసారి సుపరిపాలనను కొనసాగించండి అంటూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు .







## సంక్షేమం అభివృద్ధి వైసీపీతోనే సాధ్యం

నందిగామ, మే 5, మేజర్ న్యూస్: పట్టణంలో 17 వార్డులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రతి గడపకు తిరుగుతూ,ఎన్నికల ప్రచారంలో సీనియర్ న్యాయవాది, వైసీపీ నాయకులు కన్నెకంటి జీవరత్నం పర్యటించారు.ఈ సందర్భంగా జీవరత్నం మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పదవీకాలంలో నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశారు. ముఖ్యంగా గత నందిగామను - ప్రస్తుత నందిగామను పోల్చుకుంటే ఎంత అభివృద్ధి జరిగిందో స్పష్టంగా కనబడుతుంది.నందిగామకు రెవిన్యూ డివిజన్



సాధించాం.. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు, వంద పడకల ఆసుపత్రి మంజూరు, రూ.1.30 కోట్లతో శివాలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కేంద్రీయ విద్యాలయం మంజూరు, నగర పంచాయతీ నుండి మున్సిపాలిటీగా అప్ గ్రేడేషన్, అనాసాగరం- డివిఆర్ కాలనీలలో వైయస్సార్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేశారు.బాబు జగ్జీవన్ రామ్ భవనాన్ని అత్యాధునికంగా అభివృద్ధి చేశాం,నిరుపేదల సొంతింటి కల సాకారం చేసే విధంగా పట్టణ పరిధిలో 3 లే అవుట్లలో ఇల్లు లేని పేదలకు 2250 మందికి ఉచితంగా ఇళ్ల పట్టాలు అందజేశాం అన్నారు. నాడు -నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ఇలా అన్ని విధాలుగా ఎమ్మెల్యే డాక్టర్ జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ అరుణ్ కుమార్ సహకారంతో అభివృద్ధి జరిగింది అన్నారు. ఎంపీ కేసినేని నాని 10 సంవత్సరాల హయంలో పార్లమెంట్లో ఎన్నో అభివృద్ధి కార్యముక్రమాలు చేపట్టారు. కావున ప్రజలందరూ విజయవాడ పార్లమెంటు వైసిపి అభ్యర్థి కేసినేని శ్రీనివాస్ నాని కి, నందిగామ వైసిపి అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ని ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయవలసిందిగా కోరారు..ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బాపట్ల సాంబయ్య, పట్టా శ్రీను, విజయ,స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య

తెలుగు రాష్ట్రాల్లో ప్రచురితమవుతున్న ప్రముఖ దిన పత్రిక ఎన్‌డిపి 'సూర్య'లో వ్యాపార, ఇతర ప్రకటనలు ఇచ్చి తమ పత్రికను ప్రోత్సహించాలి. ప్రకటనలకోసం ఈక్రింది నెంబర్లను సంప్రదించాలి.

1. 9603461255
2. 9494662279

# నందిగామలో కనుమరుగవుతున్న కాంగ్రెస్ పార్టీ

## ప్రచారం ఊసే లేకపోవడం విడ్డూరం అంటున్న కాంగ్రెస్ పెద్దలు

నందిగామ, మే 5, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీకి టికెట్ తెచ్చుకున్న అభ్యర్థి కేవలం మైకు బండికే పరిమితం అవడం పలు అనుమానాలకు తావిస్తోంది.ఎంతోకొంత కాంగ్రెస్కి ఓటేసే వాళ్ళు ఈసారి బిజెపి ముస్లింలకు నాలుగు పర్సెంట్ రిజర్వేషన్ పై ఘాటు వ్యాఖ్యలు చేసింది దీనిపై నందిగామ అభ్యర్థి కాంగ్రెస్ ఒక ఊసు కూడా మాట్లాడకపోవడం ఓటింగ్ పడే అవకాశాలు ఉన్న ప్రచారం చేసుకోకపోవడం విడ్డూరంగా ఉందని కొంత ముస్లిం పెద్దలు అనుకుంటున్నారు.నందిగామలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేను ప్రచారం చేసి డబ్బు ఖర్చు పెట్టుకోవడం దేనికని గెలవను కదా అనే అపోలో అపోలో ఉండిపోవడం భావించుకోవడం అదేపనిగా ప్రచారం నిర్వహించకపోవడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ కరుడుగట్టిన ఓటింగ్ పెద్దలు అంటున్నారు.కాంగ్రెస్ కి నిలదోక్కోవాలంటే కనీసం ప్రచారం అన్న ఉండాలని మైనార్టీలు కోరుకుంటున్నారు.ఎంతోకొంత ప్రచారం నిర్వహించబడిన ఎంపీ ఓటు కాంగ్రెస్ కి వేద్దామని ముస్లింలు, క్రిస్టియన్లు మైనార్టీలు, అనుకుంటున్నారని కొంత ప్రచారం జరుగుతుంది.తన సొంత సామర్థ్యం పై అనుమానంలో ఉన్న ఉన్నప్పుడు అసలు కాంగ్రెస్ పార్టీ టికెట్ తీసుకోవడం దేనికని మోడీకి వ్యతిరేకంగా ప్రజలు ఓటు వేయండి మరియు కాంగ్రెస్ని గెలిపించండి అని స్పష్టంగా చెప్పకపోవడం కనీస ఓటింగ్ చేసుకోపోవడం విడ్డూరంగా ఉంది.రాహుల్ గాంధీ చెప్పినట్టు ఎమ్మెల్యే అభ్యర్థులు భ్రమలో ఉన్నప్పుడు పార్టీ నిదానంగా చనిపోతుందని మరణం ఒక్కసారిగా రాదు అది నెమ్మదిగా వస్తుంది మరియు కాంగ్రెస్ కి అదే జరుగుతుందని పేర్కొన్నారు.నందిగామలో మరో అపోహలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు అభ్యర్థి పట్టించుకోకపోవడం వల్ల వేరే జెండా మొయ్యాల్సిన పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు.కనీసం పోయినసారి కాంగ్రెస్ అభ్యర్థి వేల్పుల పరమేశ్వరరావు ఓట్లన్నా అర్జించాడని, కాంగ్రెస్ పార్టీ నమ్మకం పెట్టి టికెట్ ఇచ్చినప్పుడు కనీస ప్రయత్నం చేయాలని అప్పట్లో పరమేశ్వరావు తెలిపారని, కానీ ఈసారి అభ్యర్థి నందిగామలో కనపడకపోవడం ఇప్పటికైనా కాంగ్రెస్ పెద్దలు ఆలోచించి కరుడుగట్టిన కాంగ్రెస్ ఓటింగ్ ఇంకా బతికే ఉందని మోడీపై వ్యతిరేకత ఉన్నంతకాలం కాంగ్రెస్ కి ఓటు ఉంటుందని కాంగ్రెస్ పెద్దలు ఆలోచించి ఈ పది రోజులైనా కాంగ్రెస్ టికెట్ అజించాలని లేనిపక్షంలో మరో అభ్యర్థిని కేటాయిస్తే కనీసం కాంగ్రెస్కు ఓటింగ్ అన్న అర్జిస్తాడని నందిగామలో కాంగ్రెస్ పెద్దలు కోరుతున్నారు.

# మీకు తోడుగా వుంటా...మీ సమస్య పరిష్కరిస్తా

**-కేశినేని శివనాథ్**

**-56వ డివిజన్ లో కేశినేని శివనాథ్ పర్యటన**

**-ఇళ్ల పట్టాలు ఇప్పిస్తానని హామీ**

విజయవాడ : ఓల్డ్ రాజరాజేశ్వరి పేటలో గత 40 ఏళ్ల నుంచి రైల్వే స్థలంలో ఇళ్లు ఏర్పాటు చేసుకుని నివాసం వుంటున్న నివాసితులను టిడిపి విజయవాడ



పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ ఆదివారం కలిశారు. కేశినేని శివనాథ్ తో పాటు బిజెపి పశ్చిమ నియోజకవర్గ సుజనా చౌదరి తనయుడు యలమంచిలి కౌషిక్ కూడా పాల్గొన్నాడు. క్లస్టర్ ఇన్చార్జ్ ధనేకుల సుబ్బారావు ఆధ్వర్యంలో వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైల్వే స్థలంలోని వారి ఇళ్ల తొలగించుకుండా చూస్తామని..ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. ఎన్నికల ఫలితాల లోపు ఎవరైనా ఇబ్బంది పెడితే...డి.ఆర్.ఎమ్ తో మాట్లాడతానని ధైర్యం చెప్పారు. మీ సమస్య రాష్ట్ర పరిధిలోకి రాదని, కేంద్రం పరిధిలోకి వస్తుందని, అక్కడ కేంద్రరైల్వే శాఖాధికారులతో మాట్లాడతానని చెప్పారు.సుజనా చౌదరి సహకారంతో ప్రధాన మంత్రి మోదీ దగ్గరికి ఈ సమస్యను తీసుకువెళతానన్నారు. రైల్వే స్థలంలో వుంటున్న వారందరికీ ఇళ్ల పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని స్థానికులకి మాట ఇచ్చారు. అలాగే ఏ సమస్య వచ్చినా అండగా వుంటానని తెలియజేశారు. అలాగే ఈ డివిజన్ లో వున్న మంచి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానన్నారు. డ్రైనేజీ వ్యవస్థ కూడా ఏర్పాటు చెప్పిస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఎమ్.ఈశ్వర్, మాజీ ప్రెసిడెంట్ సందక సురేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి పి.శ్యామ్ సుందర్, పార్టీ నాయకులు దుర్గాప్రసాద్, ఈశ్వరకుమార్, వెంకీ లతోపాటు బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మొత పుట్టిస్తున్న తెలుగుదేశం ప్రచారం

**-రాష్టం సుభిక్షంగా ఉండాలంటే కూటమి ప్రభుత్వం రావాలి**

**-రాక్షస రాజ్యం పోవాలి రామరాజ్యం రావాలి**

కంచికచర్ల మే 5 మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో తెలుగుదేశం ప్రచారం మోత పుట్టిస్తుంది ఆదివారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయం నుండి భారీగా తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ శ్రేణులు



ప్రచారం నిర్వహించారు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు ఆధ్వర్యంలో నందిగామ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేసినేని శివనాథ్ లకు ఓట్లు వేసి గెలిపించాలని కనక తప్పెట్ల మోతలతో ఉత్సాహంగా ప్రచారం చేశారు ముందుగా స్థానిక చెవిటికల్లు సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు అక్కడినుండి చెవిటికల్లు రోడ్లో అంబేద్కర్ కాలనీ లలో అభ్యర్థుల గెలుపుకై ఓట్లను అభ్యర్థించారు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి అంటే కూటమి ప్రభుత్వం రావాలి అని నినాదాలు చేశారు కూటమి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంచారు రాక్షస రాజ్యం పోవాలి రామరాజ్యం రావాలని పిలుపునిచ్చారు మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం ముందుకు సాగించారు భారీ జన సందోహంతో నిర్వహించిన ప్రచారానికి ప్రజల్లో మంచి స్పందన వచ్చింది ఈ కార్యక్రమంలో గుత్తారత్నం,గుర్రం రామకృష్ణ,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమా వెంకట్రావు,వేమా కిషోర్ ,చలవాది నాగేశ్వరరావు, గుప్తా ఓంకార్, అల్లడికోటేశ్వరరావు, రొంపిచర్ల శ్యామ్, అమలుపూడి చంద్రయ్య, బర్రె శంకర్, బర్రె వాసు, మేడిది శ్రీనివాసరావు, ప్రసాద్ ,నీలం శ్యామల,మేడి అక్క రావు,రంగిశెట్టి నరసింహారావు,బొందల ఇజ్రాయిల్, బుడ్డి సూర్య ప్రకాష్,నల్లనాగుల అరుణ,తోటదుర్గ, తోట మల్లీ,రాజా, ముని, ఇమాంబి, పఠాన్ బాజీ ఖాన్, తరాల శ్రీను, జనసేన నాయకులు సతీష్, తోట ఓంకార్, ఖమ్మంపాటి తిరుమలరావు, నరసింహారావు, తదితర దేశం,జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# మహిళాభ్యుదయమే తెలుగుదేశం పార్టీ ప్రధాన ధ్యేయం: కేశినేని జానకి లక్ష్మీ

**-64వ డివిజన్ లో మహిళ లతో మాటా మంతీ కార్యక్రమం**

విజయవాడ: రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా అధికారంలోకి వస్తేనే మహిళల అభివృద్ధి జరుగుతుందని కేశవ జానకి లక్ష్మీ అన్నారు. బిజెపి జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనా థ్, సెంట్రల్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొండా ఉమా మహేశ్వర రావు విజయాన్ని కాంక్షిస్తూ వారి సతీమణులు కేశినేని జానకి లక్ష్మి, బోండా సుజాత 64 వ డివిజన్ కండ్రిక లో ఆదివారం మహిళలతో మాటా మంతి కార్యక్రమం నిర్వహించారు. రవి వరలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది.ఈ సందర్భంగా కేశినేని జానకి లక్ష్మీ మాట్లాడుతూ మహిళలకు తెలుగుదేశం పార్టీ ఇప్పుడు పెద్దపీట వేస్తుందన్నారు. ఈనాడు మహిళలు ఆస్తిలో సమాన హక్కు పొందుతు న్నారంటే అందుకు నందమూరి తారక రామారావు కారణమన్నారు. అన్న ఎన్టీఆర్ ఆస్తిలో సమాన



హక్కు చట్టం తీసుకురాకపోతే మహిళలకు సమాజంలో గౌరవం ఉండేది కాదన్నారు. ఆయన వారసుడిగా పార్టీ పగ్గాలు అందుకున్న చంద్రబాబు నాయుడు మహిళల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఇక అధికారంలోకి రాగానే చంద్రబాబు మహిళల సంక్షేమం కోసం 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు ప్రతి నెల 1500 ఇచ్చే ఆడబిడ్డ పథకం, ఒక కుటుంబంలో ఎంత మంది చదువుకుంటుంటే అంతమంది పిల్లలకి ఏడాదికి 15000 రూపాయలు చొప్పున ఇచ్చే తల్లికి వందనం పథకం, ఏడాదికి ఉచితం గా మూడు సిలిండర్ల లాంటి పథకాలు అందిస్తారని తెలియజేశారు.మహిళలందరూ వారి రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి అభ్యర్థిగా కేసినేని శివనాద్ ను, అభ్యర్థిగా బోండా ఉమామహేశ్వరరావు గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్. పార్లమెంటు నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సురవరపు నాగరాజు, ఇంచార్జ్ పలగాని శివ, పలగాని భాగ్యలక్ష్మి, నాగమణి, పలగాని సాయి బూత్ ఇంచార్జి శివ , మహిళా అధ్యక్షురాలు భవాని ల తో పాటు డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్రంలో జగనాసుర పాలనను ఓటు అనే ఆయుధంతో అంతమొందించాలి

**కేశినేని వెంకట్**

జగ్గయ్యపేట: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అవినీతిపరులైన రాజకీయ నేతలను ఇంటికి పంపించాలని కేశినేని వెంకట్ అన్నారు. టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్, జగ్గయ్యపేట టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య విజయాన్ని కాంక్షిస్తూ కేశినేని శివనాథ్ తనయుడు కేశినేని వెంకట్ జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట గ్రామం లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కేశినేని వెంకట్ ఇంటింటికి వెళ్లి ప్రజలకు అభివాదం చేస్తూ రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు వేయాలని అభ్యర్థించారు. అలాగే టిడిపి సూపర్ సిక్స్ పథకాలు వివరించారు.

ఈ సందర్భంగా కేశినేని వెంకట్ మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో కొండలను తవ్వడం, చెట్లను నరకడం ప్రతిపక్ష నేతల నిర్మాణాలను కూల్చడం తప్ప జగన్ చేసిందేమీ లేదన్నారు..ఇసుక దోపిడి మద్యం మాఫియాను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకొని అవినీతి సామ్రాజ్యాన్ని నిర్మించాడని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో రాక్షస పాలనకు ముగింపు పలకాలంటే ఓటు అత్యంత బలమైన ఆయుధమన్నారు. ఈ ఓటు హక్కు ఉపయోగించుకుని మన భవిష్యత్తును మనమే నిర్ణయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ కట్టా వెంకట నరసింహారావు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ఎస్ కే సుభాని లతోపాటు మండల, గ్రామ బిజెపి టిడిపి టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక విధానంతో భవన నిర్మాణ రంగ కార్మికుల భవిష్యత్తుకు భరోసా

**-చంద్రబాబు కన్నీటికి సమాధానంగా రాబోయే ఎన్నికల్లో గన్నవరంలో భారీ విజయం సాధిస్తాం**

**-వైసీపీ నాయకులు అన్యాయానికి గురి చేశారు దీనిని ప్రజలు సహించరని నమ్ముతున్నా - యార్లగడ్డ**

**-ఎన్నికల ప్రచారంలో వెల్లడించిన గన్నవరం నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు**

**-మండుటెండను సైతం లెక్కచేయకుండా యార్లగడ్డకు బ్రహ్మారథం పడుతున్న ప్రజలు**

**-జన ప్రభంజనంలా సాగుతున్న యార్లగడ్డ ఎన్నికల ప్రచారం**

హనుమాన్ జంక్షన్, మే 5, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో గన్నవరం నియోజకవర్గం జనసేన, బిజెపి బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఎన్నికల ప్రచారంలో వేగం పెంచారు. ఈరోజు ఉదయం ఆయన బాపులపాడు మండలం దంటగుంట్ల, చిరివాడ, వీరవల్లి గ్రామాల్లో స్థానిక నాయకులతో కలసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఎన్నికల ప్రచారం నిమిత్తం ఆయా గ్రామాల్లో పర్యటిస్తున్న యార్లగడ్డ వెంకట్రావుకు మండుటెండను సైతం లెక్క చేయకుండా అడుగడుగున ఆయా గ్రామల ప్రజలు బ్రహ్మరధం పట్టారు, చిరివాడ గ్రామంలో స్ధానిక టిడిపి, జనసేన యువత, నాయకుల ఆద్వర్యంలో ట్రాక్టర్లు మరియు ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీగా ఎదురేగి ఘనస్వాగతం పలికారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు.



ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ధర్పణంగా టిడిపి - జనసేన సంయుక్త మ్యానిఫెస్టో నిలిచిందని తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.చంద్రబాబును ఆయన కుటుంబాన్ని అకారణంగా దూషించి ఆయన కన్నీటికి కారణమైన వారిని ప్రజలు క్షమించరని, గన్నవరంలో జనసేన, బిజెపి మద్దతుతో తెలుగుదేశం ఘనవిజయం సాధిస్తుందని, ఆ విజయమే వారికి సమాధానమని అన్నారు. అలాగే 2019 లో వైసీపీ తనకు గన్నవరం సీటు కేటాయిస్తే అహర్నిశలు శ్రమించి, వ్యయప్రయాసలు కూర్చి గడపగడపకు తిరిగి, వైసీపీని బలోపేతం చేశానని కాని తదనంతరం చోటుచేసుకున్న పరిణామాలు ప్రజలందరికి తెలుసని అన్నారు. వైసీపీ తనకు తీవ్ర అన్యాయం చేసిందని ప్రజలు అన్యాయాన్ని సహించరన్న నమ్మకం ఉందన్నారు.

వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇసుకను అందుబాటులో లేకుండా చేసి నిర్మాణ రంగం పై ఆధారపడి బ్రతుకుతున్న సుమారు 40 లక్షల మంది కార్మికులకు పనిలేకుండా, సరైన ఆదాయ మార్గాలు లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీయే కూటమి అధికారం చేపట్టగానే ఉచిత ఇసుక విధానాన్ని తిరిగి అమలు చేసి తద్వారా భవన నిర్మాణ రంగ కార్మికుల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారు.

ప్రజలపై భారం మోపుతూ, కార్మిక హక్కులను హరిస్తున్న వైసీపీని చిత్తు చిత్తు



గా ఓడించాల్సిన భాద్యత ఆయా వర్గాలపై ఉందని అన్నారు.తెదేపా, జనసేన కూటమి ప్రకటించిన మ్యానిఫెస్టో రాష్ట్రాన్ని ప్రగతి బాటలో అగ్ర స్ధానంలో నిలిపే దిశగా ఉందని దీనిని అమలు చేసే శక్తి, సామర్ధ్యాలు కలిగిన నాయకుడు నారా చంద్రబాబునాయుడని ప్రశంసించారు. పేద ప్రజలకు సేవచేస్తూ, గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రపదాన నిలపాలని దృఢమైన సంకల్పంతో ఉన్నానని, ప్రజలందరూ మొదటి ఓటును గాజుగ్లాసు గుర్తుకు వేసి మచిలీపట్నం పార్లమెంటు కూటమి అభ్యర్ధియైన వల్లభనేని బాలశౌరికి, రెండవ ఓటు సైకిల్ గుర్తుకు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.చిరివాడ గామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న యార్లగడ్డ వెంకట్రావును వేగిరెడ్డి పాపారావు, కొత్తూరు ఆంజనేయులు, బేతాళ ప్రమీలా రాణి, సుబ్బయ్య, సురేష్ కోటం తదితరుల ఆద్వర్యంలో బాపులపాడు మండలం, పెరికీడు గ్రామానికి చెందిన పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యార్లగడ్డ వెంకట్రావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు, వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరినవారు సాలి భాగ్య రావు, వెలగపల్లి రామచంద్రరావు, వెలగపల్లి రమేష్, చెమట ఏసుబాబు, గొడవర్తి సత్యనారాయణ, తలగం రాజు, పుట్టా నాగేశ్వరరావు, జెట్టి శ్రీనివాసరావు, మనుబోతు గంగరాజు, మరియు హరికృష్ణ, చిన్నం యేసు బాబు, పాలపోదు చిట్టయ్య తదితరులు మరియు గన్నవరం మండలం కేసరపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్ జంపన జ్యోతిబాబు తన అనుచరులతో యార్లగడ్డ వెంకట్రావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి యార్లగడ్డ వెంకట్రావు తెలుగుదేశం పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరినవారు జంపన సుబ్బమ్మ, జంపన కిరణ్, జంపన తేజ, కొడాలి మురళి, జంపన ఆనంద్ రావు, కొడాలి మరియదాసు, దాసరి కోటయ్య, నిమ్మకూరు చందు, పల్లేటి కార్తికేయ తదితరులు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, దయాల రాజేశ్వరరావు, చిరుమామిళ్ళ సూర్యం, పుట్టా సురేష్, లంకా సురేంద్ర బెనర్జీ, లంకా అజయ్, గుండపనేని ఉమా వరప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు, వేగిరెడ్డి పాపారావు, గళావలి సత్యనారాయణ, ఎర్రుబోయిన కుమారస్వామి, నిర్మలపల్లి సుందరం, లావేటి వెంకటేశ్వరరావు, చలసాని శ్రీనివాసరావు, మొవ్వ వెంకటేశ్వరరావు, మెవ్వ వేణుగోపాల్, మాదాల శ్రీనివాసరావు, ఆత్కూరి కొండలరావు, గరికపాటి నాగలక్ష్మి, కలపాల సూర్యనారాయణ,



చిన్నాల లక్ష్మీనారాయణ, మండాది రవీంద్ర, సింగవరపు చంద్రమౌళి, యజ్జువరపు రంగారావు, బేతాళ ప్రమీళా రాణి, కాటూరు విజయ్ భాస్కర్, తోట మురళీధర్, మండల అప్పారావు, కర్రా ప్రసాద్ పాల్, వంపుగాని చిన్ని, తుమ్మల ఉదయ్, మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# బ్లేడ్ బ్యాచ్ ఆగడాలు అరికట్టిస్తా, కాలనీ సమస్యలు తీరుస్తా

**-టిడిపి ఎంపీ అభ్యర్థి కేసినేని శివ నాథ్**

**-వైయస్సార్ కాలనీలో ఎన్నికల ప్రచారం**

**-ప్రచారంలో పాల్గొన్న వసంత కృష్ణ ప్రసాద్ కేశినేని శివనాథ్**

**-స్థానిక సమస్యలు చెప్పుకున్న మహిళలు**

**-అండగా నిలబడి పరిష్కరిస్తానని హామీ**

జక్కంపూడి: వైయస్సార్ కాలనీలో రాత్రి సమయాలలో మహిళలను ఇబ్బంది పెడుతున్న బ్లేడ్ బ్యాచ్ ఆగడాలను అరికట్టేందుకు తక్షణం పోలీస్ చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తానని టిడిపి ఎంపీ అభ్యర్థి కేసినేని శివనాద్ చెప్పారు. మైలవరం నియోజకవర్గం జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీలో మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్ తో కలిసి కేశినేని శివనాద్



ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి ముందు స్థానిక మహిళలు కేశినేని శివనాథ్ ను కలిసి వారు పడుతున్న ఇబ్బందులు, కాలనీలోని సమస్యలు తెలియజేశారు. బ్లేడ్ బ్యాచ్ వల్ల సాయంత్రం బయటికి రావాలంటే భయభ్రాంతులకు గురి కావాల్సి వస్తుందని తెలియజేశారు. అలాగే కాలనీలో నీటి సమస్య ఉందని, ఇక ఇక్కడ డ్రైనేజీ వ్యవస్థ లేదని ఏర్పాటు చేయాలని కోరారు. రోడ్లు కూడా చాలా దారుణంగా తయారయ్యాయని చెప్పారు. కేశినేని శివనాద్ మహిళలతో మాట్లాడుతూ పోలీసులతో మాట్లాడి తక్షణం బ్లేడ్ బ్యాచ్ ఆగడాలను అరికట్టిస్తానని హామీ ఇచ్చారు. మహిళలు చెప్పిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని మాట ఇచ్చారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి వైయస్సార్ కాలనీ మొత్తం పర్యటించారు. కాలనీ వాసులు ఈ ప్రచార ర్యాలీ బ్రహ్మరథం పట్టారు. మహిళలు భారీ గా పాల్గొన్నారు. కేశినేని శివనాథ్ కి మద్దతుగా సినీ యాక్టర్ రఘు కూడా ప్రచారంలో పాల్గొన్నాడు.

చైతన్య రథం పై కేశినేని శివనాథ్, వసంత కృష్ణ ప్రసాద్ ప్రజలకు అభివాదం చేస్తూ సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అభ్యర్థించారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ వైయస్సార్ కాలనీ అభివృద్ధి తమ సమక్షంలో బొమ్మసాని సుబ్బారావు చూస్తాడని ప్రకటించారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే ఇక్కడ సమస్యలు మొత్తం పరిష్కరిస్తానన్నారు. ఇక వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ జగన్ మళ్లీ అధికారంలో వస్తే ఈ సారి అందరి ఆస్తులు లాక్కుంటాడని అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చాడని చెప్పారు. ప్రజలందరూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి ఎమ్మెల్యే తనని, ఎంపిగా కేశినేని శివనాథ్ ను గెలిపించాలని కోరారు. కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు జనసేన నాయకులు అక్కల రామ్మోహన్ (గాంధీ) గారు జనసేన తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

---

# అన్ని వర్గాల సంక్షేమానికి జగనన్న కృషి

**-వైసీపీ తోనే అభివృద్ధికి సాధ్యం..**

**-ప్రజల ఆశీర్వాదాలే ఎమ్మెల్యే గా గెలిపిస్థాయి**

**-తూర్పు ఓటు అడిగే హక్కు వైసీపీ కే ఉంది**

**-వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్**

విజయవాడ కృష్ణలంక,మేజర్ న్యూస్: రాష్టం లో ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ నికి కృషీ చేస్తుదని వైసీపీ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ అనారు.ఆదివారం తూర్పు నియోజకవర్గం లో 14 వ డివిజన్ లో ఎన్నికల ప్రచారం చేస్తూ రానున్న ఎన్నికలలో తమ అమూల్య ఓటు ఫ్యాన్ గుర్తు పై వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ. వైసిపి ప్రభుత్వం తోనే సంక్షేమ,అభివృద్ధి సాధ్యమని, తూర్పు నియోజకవర్గం ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అన్ని వర్గాల ప్రజల కు సముచిత స్థానం కల్పించమని అని ఆయన అన్నారు. నాడు నేడు ద్వారా 14 వ డివిజన్ లోని స్కూల్ నీ కోటి రూపాయల



తో అభివృద్ధి చేశాము.పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం లో రాష్ట్ర ఫస్ట్ ర్యాంక్ ఈ డివిజన్ కి వచ్చిందంటే ప్రజలు అర్థం చేసుకోవాలి కోరారు. రూ.50 కోట్ల తో పథకాలు ఈ డివిజన్ కి అందించాం.ప్రతీ గడపలో మహిళలు బ్రహ్మరథం పడుతున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పై చిల్లర వార్తలు రాయడానికి ఎల్లో మీడియా కి సిగ్గుండాలి ఘాటు గా విమర్శించారు.ప్రజలను మాయా చేసి మభ్య పెట్టాలంటే కుదరదురానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి తనను ఆశీర్వదించాలి అని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం కార్పొరేటర్ చింతల సాంబయ్య, వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాలకు అండగా జగన్ ప్రభుత్వం

విజయవాడ :రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అట్టడుగు వర్గాలకు అండగా ఉంటుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి షేక్ ఆసిఫ్‌గారు అన్నారు. ఆసిఫ్‌గారు పాతబస్తీలోని పురాతన చర్చి సెయింట్ పాల్స్ సెంటనరీ చర్చితో పాటుగా



నియోజకవర్గంలోని పలు చర్చిలను సందర్శించారు. ఆదివారం అక్కడ జరిగిన ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రార్ధనల అనంతరం చర్చి బయట ఆయన ఓటర్లతో మాట్లాడారు. దేశంలో అట్టడుగు వర్గాలకు అండగా ఉంటూ వారి ఉన్నతికి పాటుపడుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బహుజనులతో పాటుగా సమాజంలో అట్టడుగున ఉన్న సమాజానికి అండగా ఉంటూ వారి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని వివరించారు. విద్యా, వైద్య రంగాలను ఉన్నతంగా తీర్చిదిద్ది పేదల అభ్యున్నతికి జగన్ పాటుపడుతున్నారని వివరించారు. నేడు సమాజంలోని పెత్తందారులు తరుపున పని చేస్తున్న చంద్రబాబు పేదలపై దారుణమైన దాడులకు పాల్పడుతున్నారని చెప్పారు. 2014లో ఇచ్చిన ఏ వాగ్ధానాన్ని అమలు చేయకుండా మోసం చేసిన చంద్రబాబు నేడు మళ్లీ సూపర్ సిక్స్ అంటూ మరోసారి అడ్డగోలుగా మాయ చేయటానికి ముందుకు వచ్చారని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన వాగ్ధానాలను నిలబెట్టుకొని తన నిజాయితీని నిరోపించుకున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో రుద్రపాటి కుమార్, సునీల్‌కుమార్. గని.తదితరులు పాల్గొన్నారు.



# ఎస్.ఆర్.వై.ఎస్.పి పూర్వ విద్యార్ధుల సమ్మేళనం

చల్లపల్లి మేజర్ న్యూస్:స్థానిక ఎస్ ఆర్ వై ఎస్ పి జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన 1991-92 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఏ, బి, సి, డి, ఇ, ఎఫ్ తరగతులకు చెందిన నాటి విద్యార్థిని, విద్యార్థులు వారి వారి



కుటుంబ సభ్యులతో కలిసి 300 మందికి పైగా ఆదివారం జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు. దాదాపుగా 32 సంవత్సరాల తర్వాత కలుసుకున్న బాల్యమిత్రులు అందరూ ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ.. కుశల ప్రశ్నలు వేసుకుంటూ.. నాటి బాల్య స్మృతులను స్మరించుకుంటూ ఆనందంగా... ఆహ్లాదకరంగా... సంతోషంగా గడిపారు. తొలుత కళాశాల వ్యవస్థాపకులు శ్రీమంతురాజా యార్లగడ్డ శివరామ ప్రసాద్ బహదూర్ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అసువులు బాసిన గురువులకు, మిత్రులకు అంజలి ఘటిస్తూ సంతాపం తెలిపారు. కమిటీ సభ్యుల పరిచయం తరువాత ఆత్మీయ సమ్మేలానికి వచ్చిన ఇతర మిత్రులందరికీ పరిచయం చేసుకున్నారు. నాటి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఈ ప్రభాకర్ రావు, సీతారామస్వామి, జవహర్, రాయపాటి ప్రసాద్, నాగేశ్వరరావు, విజయలక్ష్మి, నాగరాజు కుమారి గురువులను శాలువా పూలమాలలు మేమంటులతో గౌరవంగా ఘనంగా సత్కరించారు. అనంతరం అందరూ కలిసి కబుర్లు చెప్పుకుంటూ విందు భోజనం ఆరించారు. తర్వాత చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించి చప్పట్లు వర్షం కురిపించాయి. సాయంత్రం చల్లని తాటి ముంజలతో అందరూ స్నాక్స్ తీసుకుని పల్లె రుచులను ఆస్వాదించారు. అనంతరం గ్రూపుల వారీగా మిత్రులందరూ కలిసి ఫోటోలు దిగుతూ సందడి చేశారు. చివరికి పళ్ళు చిత్ర గీతాలతో నృత్యం చేస్తూ హెూదాను మరిచి సందడి సందడిగా ఎంజాయ్ చేశారు. ఆత్మీయ సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరికి మేమెంటోలు బహూకరించారు. ఉపాధ్యాయులు రాజులపాటి శ్రీనివాసరావు కార్యక్రమానికి ఆద్యంతం వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ అందరి ప్రశంసలు అందుకున్నారు. కమిటీ సభ్యులు పులి గంగా సుధాకర్, ఇట్ల ప్రసాద్, భృగుమళ్ల సాయిరాం, సుధా, బోలెం నాంచారయ్య, 300 మందికి పైగా పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. చివరగా జాతీయగీతం ఆలపించి ఈనాటి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముగింపు పలికారు.

# అమరావతి వాసులను నయవంచనకు గురిచేసిన ఘనత జగన్ రెడ్డి

గన్నవరం, మే 5, మేజర్ న్యూస్:సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమికి 160 స్థానాలు తధ్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. గన్నవరం నియోజకవర్గం జక్కుల నెక్కలం గ్రామంలో గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావుతో కలసి ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మరో మాట లేకుండా గత ఐదు సంవత్సరాలలో



విధ్వంసకర పాలన కొనసాగించారన్నారు. మద్య నిషేధం అమలు చేస్తానని మహిళలను సిపిఎస్ రద్దు చేస్తానని ఉద్యోగస్తులను రాజధానిని బ్రహ్మాండంగా కడతానని అమరావతి వాసులను నయవంచనకు గురిచేసిన ఘనత జగన్ రెడ్డి దే అని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళ శక్తి పథకంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు పరిచేందుకు మేనిఫెస్టోలో హామీ ఇవ్వడం జరిగిందన్నారు. సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందివ్వడంతో పాటు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందిస్తామన్నారు అదే విధంగా వెనుకబడిన కులాలలో చేతివృత్తులను ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. లిక్కర్ షాపుల్లో 10% గౌడ కులస్తులకు అందించడంతోపాటు యాదవ సామాజిక వర్గానికి గొర్రెల యూనిట్లను మంజూరు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో తుల్లిమెల్లి ఝన్సీ , మాజీ ఎంపీపీ, సర్నాల బాలాజీ, ప్రసాదంపాడు సర్పంచ్ బెనర్జీ, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కాట్రూ అప్పారావు, కాట్రూ అప్పారావు కాట్రూ శ్రీనివాస్, మాజీ బ్యాంక్ డైరెక్టర్ పిల్లగల్ల శ్రీను వేర్ల రాంబాబు, జనసేన నాయకులు, ముద్దరబోయిన అభిమానులు, సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే

# ఫించన్ నాలుగు వేలు

## చల్లపల్లి, పాగోలులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బుద్ధప్రసాద్ అల్లుడు అశ్విన్

చల్లపల్లి మేజర్ న్యూస్ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఫించన్ నాలుగు వేల రూపాయలు, వికలాంగ ఫించన్ ఆరు వేల రూపాయలు అందించనున్నట్లు అవనిగడ్డ నియోజకవర్గ



కూటమి అభ్యర్థి డా. మండలి బుద్ధప్రసాద్ అల్లుడు శీలం అశ్వినీకుమార్ అన్నారు. ఆదివారంసాయంత్రం చల్లపల్లి, పాగోలు గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి గాజు గ్లాసు గుర్తుకే ఓట్లు వేయాలంటూ అభ్యర్థించారు. అవనిగడ్డ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి వల్లభనేని బాలసౌరి, మండలి బుద్ధప్రసాద్లను గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. బ్యాలెట్ బాక్సులోఆరవ నెంబరు గుర్తుపై రెండు ఓట్లు వేయాలని కోరారు. ఈ సందర్భంగా అశ్విన్ మాట్లాడుతూ, సూపర్‌సిక్స్ పథకాలతో ప్రతి ఇంటిలో మహిళా సంక్షేమం, రైతు సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. పెరిగే ఫించన్ఏప్రిల్ నెల నుంచే అమలుచేస్తూ మూడు నెలలకు వెయ్యేసి రూపాయలు కలిపి జులైలో ఏడు వేలరూపాయలు ఒకేసారి ఇస్తారని తెలిపారు. మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తారనీ,ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తారనీ, ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం తదితర ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తారనీ, వీటి అమలుకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు.ఎన్నికల ప్రచారంలో టీడీపీ ప్రజాప్రతినిధులు, టీడీపీ, జనసేన నేతలు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచీ విశేష స్పందన లభించింది. వల్లభనేని, మండలి రోడ్ షో టీడీపీ, బీజేపీ బలపరిచిన జనసేన బలపరిచిన జనసేన అభ్యర్థులు వల్లభనేని బాలసౌరి, మండలి బుద్ధప్రసాద్లు ఆదివారం రాత్రి రోడ్ షో చేశారు. దాలిపర్రు నుంచీ ఘంటసాల వెళుతూ చల్లపల్లి మండల పరిధిలోని లక్ష్మీపురం, సాలిపేట, రామానగరం, పుచ్చగడ్డ గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ప్రచార వాహనంపై ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు. రామానగరం సెంటరులోని శ్రీఅభయాంజనేయస్వామి వారి ఆలయంలో పూజలు చేశారు.

# క్రీస్తు బోధనలు నేటి సమాజానికి అవసరం

**-కేశినేని జానకి లక్ష్మీ**

**-పలు చర్చ్‌ల్లో ప్రత్యేక ప్రార్థనలు**

**-ప్రార్థనలు నిర్వహించిన జానకి లక్ష్మీ, బొండా సుజాత**

విజయవాడ : నేటి యువతకి క్రీస్తు బోధనలు చాలా అవసరం. బైబిల్ చదవటం వల్ల . ప్రేమ, క్షమాగుణం, సేవా గుణం అలవర్చుకోవచ్చునని



కేశినేని జానకి లక్ష్మీ అన్నారు. సెంట్రల్ నియోజకవర్గం లో 64వ డివిజన్, 63వ డివిజన్, 57వ డివిజన్, 31వ డివిజన్ ప్రాంతాల్లోని ప్రాంతాల్లోని చర్చ్ లను కేశినేని జానకి లక్ష్మీ, బొండా సుజాత తో కలిసి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజల క్షేమం కోసం కేశినేని జానకి లక్ష్మీ , బొండా సుజాత ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ టిడిపి, బిజెపి, జనసేన మహిళ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.